GOVT OF ANDHRA PRADESH
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుట, 11 సంచిక 89 రిజిస్టర్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

11-4-59 హైద్రాబాదు శుక్రవారం 100835

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

రెండు రిట్ పిటిషన్ల కొట్టివేత

హైద్రాబాద్, ఏప్రిల్ 10

తమ విసాలు పొడిగింపబడనందున ఈ నెలాఖరులోగా భారత దేశంనుండి వెళ్ళిపోవలసినదిగా ప్రభుత్వం చేసిన ఉత్తర్వుపై స్టేఆర్డరు ఇవ్వవలసినదిగా కర్నూలు జిల్లానుండి ముగ్గురు ముస్లింలు పెట్టుకొన్న రిట్ పిటిషన్ల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి ఒకటి కొట్టి వేసినది ఈ ముస్లింలు పాకిస్తాన్ జాతీయులు

ఆత్మహత్యకు దారితీసిన అగ్నిప్రమాదం

హోస్టోయి, ఏప్రిల్ 10

ఒక గ్రామంలో వ్యాపించిన అగ్ని ప్రమాదం రైతు ఆత్మహత్యకు దారి తీసినది చాంద్ పుర్వా గ్రామంలో ఒక రైతు చేనులో బయలు దేరిన మంటలు గ్రామాన్ని అలుముకొని మూడు పసులు 28 ఇండ్లు కాలిపోయినవి దాదాపు 50 వేల రూపాయల ఆస్తినష్టం సంభవించినది ఈ ప్రమాదం తన చేనునుండి వ్యాపించి నందున గ్రామస్తులు ప్రతీకారం చేసుకొంటారనే భయంతో రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు

అణుశక్తి కేంద్ర స్థాపనకు భారత ప్రభుత్వ సంకల్పం

1959 ఆఖరువరకు కెనడా ఇండియా రియాక్టర్ గూడా సిద్ధం కాగలదు

భూసంస్కరణల తరువాత పారిశ్రామిక ఆదాయం పైకూడా గరిష్ఠ ప్రమాణం

క్రమేపీ అన్నిరంగాల్లో ధనస్వామ్యాన్ని తొలగించాల్సిందేనని శ్రీ సంజీవరెడ్డి

హైద్రాబాద్, ఏప్రిల్ 10

"భూమి గరిష్ఠ ప్రమాణం నిర్ణయించడంతోపాటు పారిశ్రామిక, తదితర రంగాల్లోకూడా గరిష్ఠ ప్రమాణ నిర్ణయం జరగాలి. ఇండియాలో భూసంస్కరణలు అమలు జరిగిన తర్వాత తదితర రంగాల్లో ధనం కూడబెట్టుకోడానికి అవకాశం ఉండడం సహింపబడదు" అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీ వేళ విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు

ఈ ధనం కూడబెట్టుకొనే ధనిక స్వామిత్వాన్ని అన్ని రంగాల్లోనూ నిర్మూలించాల్సిందేనంటూ శ్రీసంజీవ రెడ్డి యిందుకు మొదట చర్యగా రాచరికాలు, జమీందారీలు, జాగీర్లు రద్దుచేయబడ్డాయని ఇప్పుడిక భూసంస్కరణలతో భూస్వాములు అంతరిస్తారని ఆ తర్వాత ఇతర రంగాల్లోని పరిస్థితులవైపు దృష్టి మరల్చాల్సి ఉంటుందనీ అన్నారు.

వివరాలన్నింటినీ ప్రభుత్వం పరిశీలించిన తరువాత భూసంస్కరణల బిల్లు ప్రకటింపబడుతుందని ఆయన చెప్పారు

భూసంస్కరణల్లో గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించేప్పుడు ఒక తులనాత్మక దృష్టి అవసరమంటూ శ్రీ సంజీవరెడ్డి గ్రామాల్లోఉన్న రైతు కూడా తన కొడుకుల్ని ఉన్నత విద్యాభ్యాసానికి పంపగలిగేస్థోమతకలిగి ఉండాలి కనుక రు 6400 ఆదాయం వచ్చే భూమి గరిష్ఠ ప్రమాణంగానిర్ణయించడమేమీ అక్రమం కాదనే వారితో తాను ఏకీభవించ సిద్ధంగా ఉన్నానన్నారు బిల్లు తయారైన తర్వాత ప్లానింగ్ కమీషన్ పరిశీలనకు పంపబడుతుందట.

కొద్దిపాటి భూములుంటే కౌలు సౌకర్యం

స్వయంగా సేద్యం చేసుకొనేవారు భూములన్నీ వదులుకోవలసి వస్తుందనే నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించదలిచిందనీ కొద్దిపాటి భూములున్నప్పుడు వాటిని కౌలుకివ్వడానికి అనుమతించవచ్చుననీ అంతేకాక సమాజ సేవకు సంబంధించిన పనులు (అంటే చాకళ్ళు, మంగళ్ళు మొదలగువారు) కలవారి భూములుకూడా కౌలుకిచ్చుకొనే అవకాశం కలిపించడానికి ఆలోచిస్తామని శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు

భూసంస్కరణలను భూములేని వారికి భూముల్ని పంచిపెట్టే దృష్టితో మాత్రమే చూడరాదని ఆయన ప్రస్తావించారు అందరికీ పంచిపెట్టేందుకు సరిపోయే భూమిలేదు భూసంస్కరణల ఉద్దేశం భూములు కొందరి వద్దనే గూడుకట్టుకొని పోకుండా చూడడం మాత్రమే అని ఆయన వివరించారు

అయితే ఏ మాత్రంభూమి అదనంగాఉండి పంపిణీకి లభించగలదన్న ప్రశ్నకాయన భూసంస్కరణల్ని గురించి గత పదేండ్లలోను చాలా ప్రచారం జరిగింది కనుక యీలోగానే జరుగవలసిన "సవరణలు" "సర్దుబాట్లు" అన్నీ జరిగిపోయి ఉంటాయనీ అందువల్ల ఎక్కువ అదనపు భూమి లభించకపోవచ్చుననీ తెలిపారు

(యు పి ఐ)

పిడతల రంగారెడ్డిగదిలో దొంగతనం

ఎం. ఎల్. ఏ క్వార్టర్సులో సంఘటన రు. 1400 అపహరణ

హైద్రాబాద్ ఏప్రిల్ 10

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ చీఫ్విప్ శ్రీ పిడతల రంగారెడ్డి ఉంటుండే ఎం ఎల్ ఏ క్వార్టర్స్లోని ('ఎ' బ్లాక్) 4 వ నెంబరుగదిలో గతరాత్రి ఎవరో రు 1400 గల పర్సును అపహరించారు

వేసవికాలం కావడమువలన తలుపులు తీసుకొని నిద్రిస్తుండగా ఈసంఘటన జరిగింది డబ్బుగల ఆ పర్సు మినహా గదిలోని యితర వస్తువులేవీ అపహరించబడలేదు

నేటి ఉదయమే ఈవార్త తెలియగానే అనేకమంది ఉన్నతపోలీసు అధికారులు వచ్చి ఆగదిని చూశారు ఆ గదికి నియోగించబడిన క్వార్టర్సు చప్రాసీని అనుమానిస్తున్నట్లు ఒక పోలీసుఅధికారి మాటిలేఖరికి తెలియజేశారు ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నది. వేసవికాలం కావడంతో బయట పండుకొంటారు గనుక రాత్రి కావలా ఉండే పోలీసుల సంఖ్యను హెచ్చించడం వాంఛనీయమని కొందరు శాసన సభ్యులన్నారు

(మా. ని)

అగ్నిప్రమాదంలో స్త్రీ సజీవదహనం

హోరోయి, ఏప్రిల్ 10

సుస్నేరి గ్రామంలో బయలు దేరిన అగ్నిప్రమాదంలో ఒక స్త్రీ మంటలకు ఆహుతి అయినది మూడు గొర్రెలు గూడా కాలిపోయినవి రు 10 వేల కరెన్సీనోట్లు దగ్ధమైనవి

అఖిలభారత హిందూ మహాసభ

ఢిల్లీలో 16, 17 తేదీలలో కార్యవర్గ సమావేశం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 10

ఏప్రిల్ 16, 17 తేదీలలో ఢిల్లీలో అఖిలభారత హిందూ మహాసభ కార్యవర్గం సమావేశమై దేశ రాజకీయ పరిస్థితిని దక్షిణాదిన కొన్ని రాష్ట్రాలలో బయలుదేరిన జాతీయ వ్యతిరేక హిందీ వ్యతిరేక ధోరణుల అరికట్టడానికి తీసుకొనవలసిన చర్యల గూర్చి చర్చించ గలదు

అణుశక్తి శాంతియుత ఉపయోగాలకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నామని ప్రధాని నెహ్రూ వివరణ

కొత్తఢిల్లీ ఏప్రిల్ 10

త్వరలోనే భారతదేశంలో అణుశక్తితో చౌకగా విద్యుచ్ఛక్తి ఉత్పాదన సాధ్యంకాగలదని అణుశక్తి కేంద్ర స్థాపనకు ప్రభుత్వం తగుచర్యలు తీసుకొంటున్నదని నేడు ప్రధాని నెహ్రూ లోకసభలో ప్రకటించారు.

లోకసభ నేడు అణుశక్తి శాఖ యొక్క రు. 7 కోట్ల డిమాండ్లు ఆమోదించిన సందర్భంగా జరిగిన చర్చకు సమాధానమిస్తూ బహుశః 1962 నుండి అణుశక్తి కేంద్రం పనిచేయ ప్రారంభించగలదని అన్నారు

అణుశక్తి కర్మాగారాల ద్వారా చౌకగా ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవచ్చునని దీని ఉత్పత్తి వ్యయం యూనిట్ ఒక్కంటికి 26 నయాపైసలు పడగలదని వివరించారు నెహ్రూ లోగ్గనులు సమీపంలోలేని ప్రదేశాలలో థర్మల్ యంత్రాల ద్వారా ఉత్పత్తిచేయబడే విద్యుచ్ఛక్తి కన్నా ఈవిధంగా మనకు తక్కువ రేటులో విద్యుచ్ఛక్తి లభించగలదని అన్నారు ఈ అభివృద్ధి పనులకైముందుగామనం యురేనియంతోనడచే అణుశక్తి కేంద్రాన్ని స్థాపించుకొనవలెనని ఇట్టి కేంద్రాన్ని స్థాపించుకొన్న ఇది 1962నుండి పని చేయడం ప్రారంభించగలదని సూచించారువీరు

ఒకసభ్యుడు చేసిన విమర్శకు జవాబిస్తూ ప్రధాని అణుశక్తి ఉత్పాదక కేంద్ర స్థాపన విషయంలో ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకొనడమేకాక దాని అమలుకు తగుచర్యలు తీసుకొంటున్నదని అయితే ఇంకా ఎప్పుడు ఏప్రదేశములో ఇది స్థాపించబడేది నిర్ణయించబడలేదని అన్నారు.

రూర్ఖేలా యూనివర్సిటీలోని సూపర్లియర్ ఇంజనీర్లకు అణుశక్తి ఎస్టాబ్లిష్మెంట్ వారు స్కాలర్షిప్ల ఇవ్వనున్నారని ట్రాంబేలోని సైంటిస్టులు పవర్ రియాక్టర్ డిజైనింగ్లో నిమగ్నులై ఉన్నారని తెలిపారు

కేంద్రంలో సూపర్లియర్ రిసర్చి మినిస్ట్రీ ఏర్పరచాలనే ప్రతిపాదనపై అంతమాత్రాన ఈ రంగంలో త్వరిత గతిన ఎలా అభివృద్ధి సాధ్యమౌతమకు అవగాహన కావడంలేదని ఇందుపై ప్రత్యేకశాఖ ఏర్పరచబడినది చాలునని అన్నారు అణుశక్తితో భారతదేశములో విద్యుచ్ఛక్తి ఉత్పాదన త్వరలోనే సాధ్యంకాగలదని ఈ రంగంలో ట్రాంబేలోని అణుశక్తి ఎస్టాబ్లిష్మెంట్ సాధించిన అభివృద్ధిని వివరించారు అణుశక్తి శాంతియుత ఉపయోగాలకు మనం ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామనిన "అప్సరా" రియాక్టర్ మనదేశపు రేడియో ఐసోటోపుల అవసరాల తీర్చగలుగుచున్నదని దీనిలో మూడవషిఫ్టుగూడా త్వరలో ప్రవేశ పెట్టబడగలదని తెలిపారు

1959ఆఖరువరకు కెనడాఇండియా రియాక్టర్ సిద్ధంకాగలదని అది ప్రపంచంలోనిఉత్తమమైన రేడియో ఐసోటోపుల ఉత్పత్తి యూనిట్ కాగలదని దీనిలో రేడియో కోబాల్టు గూడా ఉత్పత్తి చేయబడగలదన్నారు

త్వరలో మరో 100 బస్ల కొనుగోలు

రోడ్డు రవాణా జాతీయకరణ విస్తరణ ఫలితం: బ్యాంక్ ఋణంతో సింగరేణికాలరీల అభివృద్ధి

హైద్రాబాద్, ఏప్రిల్ 10

ఆంధ్ర జిల్లాలకు రోడ్డు రవాణా జాతీయకరణను విస్తరింపజేసినందున మరో 100 కొత్త బస్లను స్టేట్ రోడ్డుట్రాన్సుపోర్టు కార్పొరేషన్ కొంటుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

కార్పొరేషన్కు పేరు పెట్టుబడి రూపంలో భారతప్రభుత్వం రు 50 లక్షల్ని యిచ్చినదన్నారు కొత్తబస్లు కొనుగోలుకు ఈ మొత్తం వినియోగించ బడుతుంది

కృష్ణాజిల్లాలో ప్రయివేటీ రూట్లను తీసుకోవడం ప్రజలకు మంచి అభిప్రాయాన్ని కల్గించినదనీ, ప్రజా సౌకర్యాలు, కాలనిర్ణయం సరిగా పాటించబడుతాయని వారు నమ్ముతున్నారనీ ముఖ్యమంత్రి అన్నారు ఇది మరికొన్ని రూట్లను తీసుకోవడానికి చాల ముఖ్యమైనదన్నారు

ఆంధ్రలో ప్రస్తుతం ప్రయివేటు బస్లు విధించే ఛార్జీలే నిలపబడినవని ఆయనన్నారు ఇవి తెలంగాణ రేట్లకంటే ఎక్కువగానే ఉన్నవి, కార్పొరేషన్ క్రమేణా రాష్ట్రమంతటా ఒక రేట్లను ప్రవేశపెట్టే విషయాన్ని ఆలోచిస్తుంది

సింగరేణి కాలరీల అభివృద్ధి

సింగరేణి కాలరీల అభివృద్ధికి ఇండియన్ బ్యాంక్నుండి రు 1 కోటి ఋణాన్ని సేకరించ గలిగామని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్రం అట్టి ఋణాన్ని యివ్వనిరాకరించినందున రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ బ్యాంక్ను కోరింది.

కేంద్ర వైఖరిపట్ల అసంతృప్తి

పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్కు జరిగిన కేటాయింపుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర వైఖరికి సంతృప్తి పడలేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఇది మినహా కేంద్రంపట్ల మరే ఫిర్యాదూ లేదన్నారు (యు. పి ఐ)

ఎస్.జి.ఓ. లజీతాల హెచ్చింపు సమస్య

సాధ్యమేమో ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి: '16వతేదీ మరోఆదివారంఅనుకొంటాం'

హైద్రాబాద్, ఏప్రిల్ 10

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటిఉదయం పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ నాన్ గజిటెడ్ ఉద్యోగులు, తక్కువజీతాలు వచ్చే యితర ఉద్యోగులకు మరింత సహాయం చేయడం ఎలా అనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు 1956 నవంబర్లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండీ వారి వేతనాలు, కరువు భత్యాల హెచ్చింపు ఫలితంగా ఏటా రు. 3 కోట్ల అదనపు ఖర్చవుతున్నది.

పేకమీషన్ నియామకాన్ని కోరుతూ మొత్తం ఎస్ జి ఓ లంతా ఏప్రిల్ 16వ తేదీన "కాజువల్" సెలవు పెట్టాలని నిర్ణయించుకొన్న అంశాన్ని ఆయన దృష్టికి తేగా వవ్వుతూ "మేమంతా (మంత్రులతోసహా) అదిమరో ఆదివారం అనుకొంటాం" అన్నారు

ప్రభుత్వం అట్టి తెరిరింపులకు లొంగదనీ, అసలు తెరిరింపులుండగా వారి విషయం పరిశీలించదనీ ముఖ్యమంత్రి అన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా వారికి మరింత సహాయం చేయడం సాధ్యమేమో పరిశీలించవలసిందిగా తాను కొత్త ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కోరానన్నారు

తాత్కాలికోద్యోగులతొలగింపు

పొదుపుచర్యగా తాత్కాలికఉద్యోగుల్ని తొలగించాలనే ప్రభుత్వనిర్ణయములోమార్పులేదనీ,అయితే క్రమేణా ఆ రిక్రూటుమెంటు జరుగుతుందనీ ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణ ఉద్యోగులకు అన్యాయాలు

తెలంగాణ ఉద్యోగుల ప్రమోషన్లు మున్నగు వాటి విషయమై వారి యిబ్బందుల పరిశీలనకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పాయ్ అధ్యక్షతలో నియమించబడిన కమిటీకి ఎక్కువ పిటిషన్లురాలేదని ముఖ్యమంత్రి అన్నారు ఉద్యోగులు తమకు జరిగిన అన్యాయాల్నిగురించి శాఖాధిపతులద్వారా పిటిషన్లు పంపడం కష్టం కాదా? (శాఖాధికారుల నిర్ణయానికి అది విరుద్ధం గనుక) అని ప్రశ్నించగా పరిస్థితి అలా వుంటే వారు నేరుగా కమిటీకి పిటిషన్ను పంపవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు

ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ జరుగదు

శ్రీగోపాలరెడ్డి ఖాళీ భర్తీచేయుటపై ముఖ్యమంత్రి వివరణ: "ఎ. పి. సి. సి. అధ్యక్షతకు శ్రీ వి. బి. రాజునువదలను"

హైద్రాబాదు, ఏప్రిల్ 10

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గల 18 గురు మంత్రులు గల ప్రభుత్వాన్ని విస్తరించే ప్రతిపాదన ఏమీ ప్రస్తుతానికి లేదని నేడు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

డా॥ బి గోపాలరెడ్డి కేంద్రమంత్రి వర్గంలోకి వెళ్ళినారు కనుక ఎప్పుడూ ఖాళీని భర్తీ చేస్తారని విలేఖరులు ప్రశ్నించగా ముఖ్యమంత్రి ప్రస్తుతానికి ఆ ఉద్దేశం లేదనీ ఎగువ సభ ఏర్పడిన పిమ్మట అందుండి ఒకని మంత్రిగా తీసుకుంటాననీ ఎగువసభ నాయకుడు తెలంగాణ వ్యక్తి అయిఉంటారనీ చెప్పారు

ఎ పి. సి సి అధ్యక్షత

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షతకు రాజీనామా ఇచ్చినందున ఆస్థానంలో ప్రస్తుతపు మంత్రి ఎవరో ఒకరు నియమింపబడుతారన్న అభిప్రాయాన్ని ఆయన బలపరచ లేదు. ఎ పి సి సి అధ్యక్షుడుగా ప్రస్తుత ప్లానింగ్ మంత్రి శ్రీ వి బి రాజు ఎన్నుకోబడుతారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా తానుమంత్రి వర్గంనుండి ఎవ్వరినీ వదులుకోజాలను అని ముఖ్యమంత్రి జవాబిచ్చారు కాని ఎవరు ఎ పి సి సి అధ్యక్షుడుగా ఎన్నుకోబడినా ఏకగ్రీవమన్నికే జరుగుతుందనీ ఆయనవిశ్వాసంవెల్లడించారు

క్రమశిక్షణ చర్యలు

ఇటీవలి రాజ్యసభ ఎన్నికల్లోపార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ ఓటు చేసిన 40 మందిపైచిలుకు కాంగ్రెసు శాసన సభ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా అన్నప్రశ్నకాయన యీ విషయమంతా కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమక్షంలో ఉందనీ ఏ నిర్ణయమైనా తీసుకోదారితే అదే సమర్థమైన వ్యవస్థ అనీ అన్నారు

పార్టీవదిలివెళ్ళడమే మంచిది

కానిఓరిస్సాలోజరిగినట్లు యిక్కడ కూడా వారంతా తమ తప్పు తాము అంగీకరించడం చాల మంచి పని అనీ అలా జరుగకుంటే తిరిగి ఇటువంటి అక్రమ ప్రవర్తనలు సంభవించకుండా తీవ్ర క్రమశిక్షణ చర్యలు తీసుకోడమే ఉత్తమమని తాను భావిస్తున్నానని యిటువంటివ్యవహారాల్ని బలవదర్శనాలతో పరిష్కరించ జూడడం తన కిష్టం లేదనీ ఇటువంటి వర్గం పార్టీలో చాలకొద్దిగాఉన్నందున వారితో వ్యవహరించడం అసాధ్యం కావున వారు పార్టీవిడిచివెళ్ళడమే మంచిదనీముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయం వెల్లడించారు

రాష్ట్రంలో కాంగ్రెసు వ్యవస్థను పటిష్టం చేసే విషయం తాను తీవ్రముగా ఆలోచిస్తున్నానని పలువురితో చర్చిస్తున్నానని కూడా ఆయన చెప్పారు గత కొన్నాళ్ళలో తాను డా॥ ఎం చెన్నారెడ్డిని ఇతర మిత్రులను కూడా కలిసి మాట్లాడాడన్నారు. అందర్ని కూడగట్టుకొని వచ్చి కాంగ్రెసును బలపరచాలనే తన ఆకాంక్షనీ పార్టీ సభ్యులు యిందుకు సహకరించమైన సూచనలు చేస్తే తప్పక కామోదిస్తానని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు (యు పి ఐ)

మంత్రివర్గాలుమారితే కష్టాలు తీరవు

మంత్రిత్వాలను కూలద్రోయ యత్నించేవారు పాకిస్తాన్సుచూపైనా గ్రహించాలని శ్రీ ఢేబర్

జలంధర్, ఏప్రిల్ 10

రాష్ట్రంలో మంత్రివర్గాలు తరుచు మారుతుండాలనే తత్వం కనపరిచేవారిని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ నిన్న యిక్కడ మండల కాంగ్రెసు కమిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తూ నిరసించారు.

మంత్రివర్గాలు తరుచు మారినంత మాత్రాన ప్రజలకు కష్టాలు దూరం కావు పాకిస్తాన్లో మంత్రివర్గాలు మారుతూనే ఉన్నాయి అందువల్ల పరిస్థితులు మరింత విషమిస్తున్నాయేగాని ఏమిలాభం చేకూరుతున్నది అని శ్రీ ఢేబర్ ప్రశ్నించారు

మంత్రివర్గాల్ని పడగొట్టాలని శతవిధాల ప్రయత్నిస్తున్న వారిని హెచ్చరిస్తూ శ్రీ ఢేబర్ మంత్రివర్గాలను పడగొట్టివారు సాధించేదేమీలేదు, మంత్రివర్గాలు ప్రజావసరాలను తీర్చడానికి తగినబలం చేకూర్చుకొనేట్లు వాటితో సహకరించాలని అన్నారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య దారిద్ర్యం,నిరుద్యోగం,ఆకలి. యీ మూటనుండి మండల కాంగ్రెసు కమిటీలు దృష్టి మరల్చరాదు అని శ్రీ ఢేబర్ హెచ్చరించారు.

మన దేశంలో ఎకరా ఫలసాయం ప్రపంచంలో అన్నిదేశాల్లోకన్న చాల తక్కువగా ఉందని పేర్కొంటూ శ్రీ ఢేబర్ రైతులు కష్టపడి ఫలసాయాన్ని ఇబ్బడిచేస్తూ పోతే మరో పదేళ్ళలో ఆహారసమస్య తీరుతుందని అన్నారు దేశజనాభా పెరిగిపోతున్నది తిండిగింజలు చాలడంలేదు దేశంలో ఆకలి ఎక్కువవుతున్నది ఆకలికొన్న ప్రజలు ఏమి చేస్తారో ఎవరికీ తెలియదు అందువల్ల ఎల్లకాలం కాంగ్రెసుప్రభావం ఉంటుందని అనుకోరాదు ఈవాతావరణంలో ఆలోచించి మండల కాంగ్రెసులు పనిచేయాలి అని శ్రీ ఢేబర్ అన్నారు

దేశంలో మతకక్షలు నశించాలని కూడా ఆయన ఉద్బోధిస్తూ అకాలీలు జన సంఘాలు రెండూ తమఅస్తిత్వం కోసం పరస్పర సహకారంతో పనిచేస్తున్నట్లున్నాయన్నారు

మైసూర్ కాంగ్రెస్ లెజిస్లేచర్ వ్యవహారాలు

విచారణకు త్వరలో హైకమాండ్ ప్రతినిధి పంపబడగలడట

బెంగ్లూర్, ఏప్రిల్ 10

మైసూర్ లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సమావేశం నేడు ఇక్కడ జరిగినది దీనిలో ముఖ్యమంత్రి మరియు మైసూర్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడగు ఎస్ నిజలింగప్ప మైసూర్ పి సి సి, అధ్యక్షులు ఎస్ చన్నయ్య గతవారం తాము కాంగ్రెస్ హైకమాండ్తో మైసూర్ కాంగ్రెస్ రాజకీయాల గూర్చి జరిపిన సంప్రదింపుల వివరించారని తెలుస్తున్నది

కాంగ్రెస్ హైకమాండ్ ఇక్కడి కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలింపబూనుకున్నది కావున పార్టీ హైకమాండ్ ఇచ్చే ఎట్టి నిర్ణయానికైనా కట్టుబడి ఉండాలని అంగీకరించబడినది ఈ సమావేశంలో కొన్ని అంశాలపై తీవ్ర చర్చ జరిగినదట కాంగ్రెస్ హైకమాండ్ ఇక్కడి వ్యవహారాల విచారణకు త్వరలో తన ప్రతినిధిని పంపగలదని నిజలింగప్ప ఈ సమావేశం తెలిపారు

నెహ్రూను ఆందోళన పరుస్తున్న జనాభా సమస్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

నిన్న లోకసభలో విదేశాంగ వ్యవహారాల పద్దును గురించిన సందర్భంగా సేఠ్ గోవిందదాస్ మనదేశంలోగల అదనపు జనాభాను ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ మున్నగు కామన్వెల్తు దేశాల్లో నివసింప జేస్తే బాగుంటుందని సూచనచేయగా ప్రధానినెహ్రూ తీవ్రంగా వ్యతిరేకించి ఆ మాదిరి "కోళ్ళపెంపకం" పనికి రాదన్నారు

ప్రధాని నెహ్రూ జనాభా సమస్య పట్ల చాల ఆందోళన వ్యక్తం చేశారు జనాభా కంట్రోలునకు అమలుపరచవలసి వచ్చేపద్ధతులను మినహాయించి ఏవిధంగా యీ సమస్యను పరిష్కరించాలో తోచడం లేదనికూడా ఆయన అన్నారు.

వి వి ఎక్సెల్సియర్ హైస్కూలు వార్షికోత్సవాలు

హైద్రాబాద్, ఏప్రిల్ 10

వివేకవర్ధని విద్యాసంస్థవారి ఎక్సెల్సియర్ హైస్కూలు వార్షికోత్సవము బహుమతి ప్రదానోత్సవములు 11వతేదీ సాయంత్రం 5-30 లకు హైద్రాబాద్ మేయర్ శ్రీ బి కిషన్లాల్ అధ్యక్షతన జరుగుతాయి.

104 అక్షరాలు చెక్కిన బియ్యపుగింజ, అగ్గిపుల్లల కుతుబ్ మీనార్

రైల్వే ఉద్యోగుల కళానిపుణత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

రైల్వేల 105 వార్షికోత్సవాల సందర్భంగా యీ వేళ యిక్కడ ప్రారంభింపబడిన రైల్వే ఉద్యోగుల చేతివృత్తుల కళల ప్రదర్శనలో చిత్తరంజన్లో లోకోమోటివ్ వర్కు షాపు ఉద్యోగి ఒకరు 104 అక్షరాలు చేతితో చెక్కబడిన ఒక బియ్యపుగింజను, లోవాల్లోని ఒక రైల్వే ఉద్యోగి అగ్గిపుల్లలతో తయారు చేసిన కుతుబ్ మీనార్ను ప్రదర్శించారు ఈ రెండు వస్తువులు ఎక్కువ మందిని ఆకర్షిస్తున్నాయి

నేటి ప్రదర్శనను రైల్వేల మంత్రి శ్రీజగజీవనరాం ప్రారంభించారు

ఈ ప్రదర్శనలో స్త్రీ వర్గ నుండి జనరల్ మేనేజర్ వరకు అన్ని తరహాల ఉద్యోగులు తయారు చేసిన వస్తువులూ ఉంచబడ్డాయి ఎక్కువ వస్తువులు ఉత్తర రైల్వేలోని వారి నుండి లభించాయి

క్యూబా కొట్లాటలలో 40 మంది మృతి

రేడియో స్టేషన్లను స్వాధీన పర్చుకోవాలనే తిరుగుబాటు దార్ల ప్రయత్నంలో

హవానా (క్యూబా) ఏప్రిల్ 10

హవానాలో నిన్న తిరుగుబాటు దారులకూ ప్రభుత్వానికీ మధ్య జరిగిన కొట్లాటలలో సుమారు 40 మంది చనిపోయారు

సాధారణ సమ్మె విషయమై బ్రాడ్కాస్టు చేయడానికి రేడియో స్టేషన్లను స్వాధీన పర్చుకోవాలని తిరుగుబాటుదార్లు ప్రయత్నించడంతో యిబ్బంది ప్రారంభమయినది. తిరుగుబాటుదారులు ఎల్టిసినిటీ తీరాన్ని త్రెంచి వేశారు ఫలితంగా నగరమంతా చీకటిలో ఉండవలసి వచ్చింది.

రహదార్ల శాఖామాత్యులు శ్రీ యం నరసింగరావు ఏప్రిల్ 11న కారులో బయలుదేరి నర్సాపురం, పోచారం, నిజాంసాగర్, బన్సీవాడా, లోధన్, నిజామాబాద్ ప్రాంతాల పర్యటనకు వెళ్తారు తిరిగి వారు 14వ తేదీ హైదరాబాదు చేర్తారు.

హిందీ అమలుకు భారీ ఉద్యమం

డా॥ రఘువీర్ అభిప్రాయం

లండన్, ఏప్రిల్ 10

భారత సాంస్కృతిక పరిషత్తు డైరెక్టరు డా॥ రఘువీర్ నిన్న ఒక విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ దేశంలో అధికార భాషగా ఇంగ్లీషుస్థానే హిందీని ప్రవేశపెట్టడంకోసం భారీయెత్తున ఉద్యమం సాగించాలన్నారు రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలు అధికార భాషలుగా వెనువెంటనే అమల్లోకివస్తే తప్ప రాష్ట్రభాషగా హిందీని అమలు పరచజాలమని కూడా ఆయన ప్రస్తావించారు

రాష్ట్రాల్లో ప్రాంతీయభాషలు అధికార భాషలు కావించబడితే హిందీని అమలుపరచడానికి గడువును పెంచక్కరలేదనీ విదేశభాషను వెంటనే తొలగించుకొని హిందీని ప్రవేశపెట్టుకోవచ్చునని శ్రీ రఘువీర్ అన్నారు

ప్రాథమిక దశనుండి పరిశోధనాత్మక విద్యా దశవరకూ విద్యను ప్రాంతీయ భాషల్లోనే బోధించాలనీ ఇంగ్లీషు అధ్యయనాన్ని పరిమిత పరచాలని డా॥ రఘువీర్ అభిప్రాయం వెల్లడించారు

కాని భారతీయ విద్యార్థులు చైనీస్, జపానీస్, జర్మన్, ఫ్రెంచి, రష్యన్ మున్నగువిదేశభాషలుకూడా నేర్వాలని డా॥ రఘువీర్ కోరారు.

టోకియోలో భారత నృత్య ప్రదర్శనాలు

టోకియో, ఏప్రిల్ 10

భారతీయ గాయక, నర్తక బృందంవారు ఏర్పాటుచేసిన ప్రదర్శనాన్ని టోకియో ప్రజలు విశేషంగా మెచ్చుకున్నారు ఈ బృందం యీనెల 1వ తేదీన ఇక్కడకు వచ్చింది

ఈ ప్రదర్శనంలో దమయంతీ జోషీకథక్ నృత్యాన్నీ, కమలా లక్ష్మణ్ భరత నాట్యాన్నీ ప్రదర్శించారు రవిశంకర్ సితార్ కచేరీ చేశారు

ఈ ప్రదర్శనానికి భారత రాయబారి శ్రీ ఝా ఆయన పత్నీ మణి, జపాన్‌లోని దూత్య కార్యాలయాధిపతులూ జపాను దేశపు ఉద్యోగులు హాజరయ్యారు

ఆ మరుసటి రోజున స్థానిక వార్తాపత్రికలన్నీ భారత సంగీత నృత్య సంప్రదాయాలను కొనియాడుతూ వ్యాసాలు ప్రచురించాయి

కరీమ్‌నగర్, సిద్ధిపేట మరియు ఇతర జిల్లాలవారు జాగ్రత్త!

కొందరు కంటి అద్దముల వ్యాపారస్తులు జిల్లాలలో తాము మా యొక్క ఏజంట్లమని మేనేజరు లేక బంధువులమని మరియు శిష్యులమని మోసము చేయుచున్నారు కావున వీరినుండి మోసపడకుడు మీఅమూల్య నేత్రములు వీరి అధీనము చేయకుడు మీరు ఎప్పుడైనను హైదరాబాదుకు వచ్చినప్పుడు సొంతముగా డాక్టర్ లుఖ్మాన్ గారితో సంప్రదించుడు మా ఎట్టి ఏజంట్లను జిల్లాలకు పంపలేదు

మేనేజరు షోరూం

డాక్టర్ లుఖ్మాన్‌గారు

జనతా ఆప్టీషియన్

కంటి అద్దముల నిపుణులు, నేత్ర చికిత్సకులు న్యూ వసంత్ విహార్ లాడ్జి ఎదురుగా, నిజాం పాహి రోడ్, హైదరాబాదు

రు. 6/- లకు రేడియో పొందండి.

మధురమైన పాటలు, సమాచారములు విద్యుచ్ఛక్తి లేక బ్యాటరీ లేకుండా వినండి మీ వ్యాపారము అభివృద్ధి కొరకు ఈ విధానము ఆరంభమైనది వెంటనే వ్రాయండి స్టాకు బహుకొద్ది

American Trading Agency (G P H) Bahadurgarh Near Delhi.

విళంబి సం॥ చైత్ర బ॥ అష్టమి
సా 5-38 ఉ పా తె 5-29
వ వ 12-34 మొ. 2-15 వరకు
(శాలివాహనశకము 1-1-1880)
1958 ఏప్రిల్ 11 శుక్రవారము

మానసిక సమానత

"ఆర్థిక క్రాంతికి అధిష్ఠానమే మానసిక సమానత. "మానసిక సమానత" తాత్పర్య మేమనగా మానవులందరిలోను ఒక్కటే ఆత్మ సమాన రూపముగా వాసము చేయుచున్నదనియు, మనము దేహములు కాదనియు ఆత్మలమనియు అనుటయే."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఏప్రిల్ 11

శుక్రవారము

ప్రపంచ ఆరోగ్యసంస్థ

ఐక్యరాజ్యసమితికి సంబంధించిన కార్యక్రమాలను గూర్చి ప్రపంచములో అభిప్రాయ భేదాలుఉండవచ్చును. ఐక్యరాజ్యసమితికి సంబంధించిన భద్రతా మండలి, రాజకీయ సంఘము మొదలైన రాజకీయసంస్థలు చేసిన పనిని గూర్చి, ఇకముందు చేయగల పనినిగూర్చి అనేకులకు అనేక సంశయాలు ఉండవచ్చును. కాని ఐక్యరాజ్యసమితికి అనుబంధముగానున్న కొన్ని రాజకీయేతర సంస్థల కార్యక్రమాలను గూర్చి యెవరికిని యెటువంటి సంశయాలు కలుగవలసిన ఆవశ్యకత లేదు. ఈ సంస్థలలో విద్యా వైజ్ఞానిక సంస్థ, ఆరోగ్యసంస్థలు ముఖ్యమైనవి. గడచిన కొన్ని సంవత్సరాలలో యీ రెండు సంస్థలు ప్రశంసనీయముగా పని జేసినవని చెప్పకతప్పదు

ప్రపంచ ఆరోగ్యసంస్థకు యీ వారమే అన్ని దేశాలలోను, అన్ని ప్రాంతాలలోను వార్షికోత్సవాలుజరిగినవి. ఈ ఉత్సవాలలో ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇప్పటివరకు చేసిన పనిని సమీక్షించి, భవిష్యత్తులో చేయవలసిన పనిని గూర్చి సమాలోచించుట జరిగినది ఈ సంస్థ స్థాపితమై ఇప్పటికి పదిసంవత్సరాలు గడచినవి. ఈ పదిసంవత్సరాలలో యీ సంస్థ తన కర్తవ్యమును బాధ్యతాయుతముగా నిర్వహించినదని చెప్పవచ్చును. రోగాలు, వ్యాధులు, మానవ కోటిలోని కుల, మత, వర్ణ, వర్గ, దేశ, ప్రాంత భేదాలను పాటించవు సరియైన ఆహారాది వసతులు లేక వెనుకబడిన ప్రాంతాలలో కొన్ని వ్యాధుల విజృంభణ యెక్కువగా కనుపించుచున్నది. ఈ ప్రాంతాలలో యీ విజృంభణను అరికట్టుటకు ప్రపంచ ఆరోగ్యసంస్థ చేసిన కృషి ప్రశంసనీయము.

ఆధునిక విజ్ఞానము అనేక వ్యాధుల నివారణకు నూతన ఔషధాలను, పద్ధతులను కనిపెట్టినది. ఈ నూతన పద్ధతులద్వారా సాంక్రామిక వ్యాధులైన మలేరియా, ప్లేగు, కలరావంటి వ్యాధులని వారణకుతగినచర్యలు తీసికొనబడినవి. తత్ఫలితముగా యీ వ్యాధుల వ్యాప్తి చాలమట్టుకు అరికట్టబడినది. రోగనివారణకన్న రోగ నిరోధము ఉత్తమమైనదను ఉద్దేశముతో కొన్ని ఆరోగ్య పథకాలను అమలుచేయుట జరిగినది క్షయవంటి వ్యాధులకు చికిత్స చేసి పోగొట్టుటకు మంచి ఔషధాలు కనిపెట్టబడినవి. ఈ ఔషధాలు మానవకోటికి అత్యంత ఉపయుక్తములుగా నున్నవి. ఈ వ్యాధుల చికిత్స, నివారణ మొదలైనవానికి సంబంధించిన ఆధునిక విజ్ఞానము, ఔషధ సహాయము ప్రపంచములోని అన్ని ప్రాంతాలకు అందుబాటులో నుంచుటకొరకు యీ ప్రపంచ ఆరోగ్యసంస్థ చక్కగాపనిజేసినది. రోగబాధా నివారణకు భౌగోళికమైన పొలిమేరలు ప్రతిబంధకములు కాగూడదని ఉద్దేశించి, సమస్త మానవ ప్రపంచమును ఏక ఖండముగా భావించుకొని ఇందుకు అనుగుణముగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటివరకు చేసిన పని అత్యంత ప్రశంసాపాత్రమని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఇక ముందుగూడ యీ సంస్థ ఇతోధికముగా కృషిగావించి, మానవ క్షేమమునకు యావచ్ఛక్తితో కృషి చేయగలదని ఆశించవచ్చును

ప్రపంచ ఆరోగ్యసంస్థ సహకారము భారత దేశానికి గూడ లభించినది. ఈ సహకారము ఇక ముందు ఇంకను యెక్కువగా లభించగలదని విశ్వసించవచ్చును గడచిన సంవత్సర సమీక్షవలన మన దేశములోని కొన్ని ప్రాంతాలయందు స్ఫోటకము, కలరావంటి వ్యాధులు యెక్కువగా వ్యాపించి, చాల నష్టము కలుగజేసినట్లు తెలియుచున్నది. ఈ వ్యాప్తి నివారణకు కృషి చేయవలసి యున్నది. క్యాన్సర్ వంటి కొన్ని వ్యాధులకు ఇప్పటివరకు ఆధునిక విజ్ఞానమువలన పూర్తి నివారణ కలుగజేయు చికిత్సా విధానము అమలులో నికి రాలేదు. ఆధునిక విజ్ఞానము అణుబాంబులవంటి మానవ సంహార కార్యక్రమానికిగాక, రోగనిరోధ నివారణాది మానవ క్షేమ కార్యక్రమానికి ఉపయుక్తము కావలెను. ఇందుకొరకు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇతోధికముగా కృషి గావించవలెను

జపాన్‌లో సంస్కృత హిందీ భాషాధ్యయనం

రెండు విశ్వవిద్యాలయాలలో సకలావకాశాలూ కలవట

కలకత్తా, ఏప్రిల్ 10

జపాన్‌లో సంస్కృతం, హిందీ భాషలు రెండూ విద్యార్థులకు సుపరిచిత భాషలు కాగలఏర్పాట్లున్నాయి, టోక్యో, క్యోటో విశ్వ విద్యాలయాలలో సంస్కృత హిందీభాషలు నేర్వడానికి సకలావకాశాలూ ఉన్నాయట

భారత ప్రభుత్వ ఆహ్వానాన్ని అందుకొని భారత పర్యటనకు విచ్చేసిన జపాన్ విద్యానిపుణుడు ఎన్ కొబయాషి యీ విషయం ఇక్కడ వెల్లడించాడు

మానసిక విప్లవం

ప్రజాస్వామ్యసక్రమఅనుసరణకు జయప్రకాశ్ సూచన

బొంబాయి, ఏప్రిల్ 10

ప్రజాస్వామ్య ప్రధాన లక్షణమైన ప్రజల పరిపాలనా విధానాన్ని సక్రమంగా అమలు పరచాలంటే వివిధ వ్యక్తులు పరస్పరమధ్యగల గర్భశత్రుత్వాలు నశించడానికి తోడ్పడగల మానసిక విప్లవం సమాజంలో రావాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ అభిప్రాయం వెల్లడించారు.

పరిసర పారిశుద్ధ్యరక్షణ

10 ఏళ్లలో సాధించిన పురోగతి వివరణ

పరిసరములలో పారిశుద్ధ్యాన్ని కాపాడడం వల్ల ఆరోగ్యం పెంపొందుతుందనే కాకుండా అదిపౌరుల ప్రాథమిక జన్మహక్కనికూడా భారత ప్రజలు, ముఖ్యంగా పారిశ్రామిక కార్మికులు గుర్తిస్తున్నారు ప్రజలందరూ ఈ సత్యాన్ని గుర్తించడం వల్ల ప్రజల జీవన వ్యయ ప్రమాణాలను పెంపొందించడానికి యెంతో దోహదం ఏర్పడుతోంది ప్రజల సముద్ధరణకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది అందువల్ల, పరిసర పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆరోగ్యవిషయిక దృష్ట్యానే కాకుండా జీవిత ప్రాథమిక అవసరంగా పరిగణించి నిర్వహించవలసి ఉంది పరిసర పారిశుద్ధ్య రక్షణ సంఘం (1949)

పరిసర పారిశుద్ధ్య రక్షణ కార్యకలాపాలలో భారతదేశం ఇతర దేశాలకంటే చాలా వెనుకబడి ఉన్నదన్న సత్యం చాలాకాలం క్రితమే గుర్తించబడింది. 1949వ సంవత్సరంలో నియమించబడిన భోర్ సంఘం యీ సమస్యలను పరిశీలించి మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల కార్యక్రమాలను సిఫార్సు చేసింది ఆ తరువాత 1949లో ఏర్పడిన ఒక ప్రత్యేక సంఘం యీ విషయాన్ని కూలంకషంగా పరిశీలించి పరిసర పారిశుద్ధ్య రక్షణ కార్యక్రమాల నిర్వహణకు కొన్ని నిర్దిష్టమైన సిఫార్సులనుచేసింది

పదేళ్లక్రితం భారతదేశంలో గ్రామసీమలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు సరిగా నిర్వహించబడలేదనే చెప్పాలి నూరింట 80 వంతుల జనాభా నివసించే గ్రామాలలో పరిస్థితి అలా వుండగా, ఇక పట్టణాలలోనూ,గత రెండు దశాబ్దాలుగా జనాభా విపరీతంగా పెరిగిపోతోంది దానితో పురపాలక సంఘాల ఆరోగ్య కార్యక్రమాలు చాల దెబ్బతిన్నాయి

కొన్ని రాష్ట్రాలలో యీ విషయమై శ్రద్ధవహించ బడినా, సమస్య తీవ్రతదృష్ట్యా గణనీయమయిన అభివృద్ధి సాధించలేక పోయాయి పైగా మనకు సాంకేతిక నిబ్బంది సాధనసామగ్రులు కూడా కొరతఅయ్యాయి

జాతీయ కార్యక్రమం

కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై శ్రద్ధవహించి 1954 ఆగస్టు- సెప్టెంబరు నెలలలో జాతీయ నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభించింది ఈ కార్యక్రమం క్రింద మంచినీటి సరఫరా కార్యక్రమాలు, మురుగునీటి పారుదల సౌకర్యాలు కల్పించబడతాయి వచ్చేకొద్ది సంవత్సరాలలో దేశంలోని గ్రామీణ, నాగరిక జనాభా నివసించే అన్నిప్రాంతాలలోనూ యీ కార్యక్రమం విస్తృతం చేయబడుతుంది

ఈ పథకం క్రింద ఆ ఈ కార్యక్రమాలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు, సాంకేతిక సహాయమూ, ఆర్థిక సహాయం కూడా చేయబడతాయి- అమెరికా సాంకేతిక సహాయ పథకం క్రింద, అమెరికా ప్రభుత్వం నుంచి వలసిన సాధన సామగ్రులు దిగుమతవుతున్నాయి ఈ సామగ్రులను రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిణీ చేస్తున్నారు.

నగరాలలో నీటిసరఫరా, మురుగు నీటిపారుదల సౌకర్యాలను కల్పించే నిమిత్తము, రాష్ట్రాలకు ఋణాల రూపంలో సహాయం చేయబడుతోంది ప్రథమ ప్రణాళికా కాలంలో 1954 సెప్టెంబర్ నుంచి 1956 మార్చి వరకూ అంటే 18 నెలలలో 196 మంచి నీటి సరఫరా పథకాలలో, 58 మురుగు నీటి పారుదల పథకాలు మంజూరు చేయబడ్డాయి వీటి నిర్వహణ నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వాలకు, 829 465 లక్షల రూలు అప్పుగా మంజూరు చేయబడింది

ఇక, గ్రామప్రాంతాలలో ఈ పథకాలనిర్వహణకుగానుసొమ్ముగ్రాంటులుగా మంజూరు చేయబడుతోంది ఆయా పథకాల కయ్యేఖర్చులో సగం భాగాన్ని గ్రాంటుగా ఇస్తున్నారు ప్రథమ ప్రణాళికా కాలంలో 1954 సెప్టెంబరు నుంచి 1956 మార్చివరకూ ఇందుకై మొత్తం 184 పథకాలను పంపాయి ఆ పథకాల నిర్వహణకుగాను కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు గ్రాంటుగా 280 0675 లక్షల రూలు మంజూరు చేసింది

ద్వితీయ ప్రణాళికలో

వివిధ రాష్ట్రాలలో మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల పథకాల నిర్వహణ నిమిత్తం ద్వితీయ ప్రణాళికలో 91 కోట్ల రూల మొత్తం కేటాయించబడింది వీటిలో గ్రామప్రాంతాలలో నిర్వహించబడే పథకాలకు 28 కోట్ల రూల మొత్తం ప్రత్యేకించబడింది మిగిలిన మొత్తం నగర ప్రాంతాలలో అమలు జరుపబడే పథకాలకు వెచ్చించబడుతుంది.

ప్రథమ ప్రణాళికలో అంతేకాలంలో కేటాయించబడిన మొత్తంకంటే ద్వితీయ ప్రణాళికలో కేటాయించబడిన మొత్తం అయిదురెట్లు వుంది ద్వితీయ ప్రణాళికా కాలంలో ఇంతవరకూ వివిధ రాష్ట్రాలకు, 1336 19 లక్షల రూలు అప్పులుగానూ, 294 945 లక్షల రూలు గ్రాంటులుగానూ యివ్వబడింది దేశమంతటా గ్రామసీమలలో 194పథకాలూ, నగర ప్రాంతాలలో 258 పథకాలూ ప్రస్తుతం అమలులో వున్నాయి

వ్యవస్థీకరణ శిక్షణ సౌకర్యాలు

ప్రజారోగ్య కార్యక్రమాలను రాష్ట్ర స్థాయిలోనూ, కేంద్ర స్థాయిలోనూ నిర్వహించేందుకుగాను తగిన ఒక వ్యవస్థను ఏర్పాటుచేయాలని గత పదేళ్ళనుంచీ భావించబడుతోంది కేంద్ర ఆరోగ్య శాఖ డైరెక్టరు-జనరలు కార్యాలయంలో 1954 సెప్టెంబరు నెలలో ఒక కేంద్ర ప్రజారోగ్య ఇంజినీరింగు వ్యవస్థ నెలకొల్పబడింది రాష్ట్రాలలో గత పదేళ్ళలోనూ ఇలాంటి శాఖలు ఏర్పడ్డాయి నిబ్బందికి శిక్షణయిచ్చే పథకానికి కూడా ప్రాధాన్యమివ్వబడింది ఇందుకై రెండవ ప్రణాళికలో 50 లక్షల రూల సొమ్ము కేటాయించబడింది

ఈ కార్యక్రమం క్రింద రెండవ ప్రణాళికా కాలంలో ఇంతవరకూ రాష్ట్ర ప్రభుత్వాలచే పంపబడిన 200 మంది అభ్యర్థులు, కలకత్తాలోని అఖిల భారత ప్రజారోగ్య శిక్షణసంస్థలోనూ గిండీలోని ఇంజినీరింగు కళాశాలలోనూ ఢిల్లీ వాటర్ వర్క్సు సంస్థలోనూ తర్ఫీదు అయ్యారు శిక్షణ కాలంలో వారికయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరించింది ప్రజారోగ్య ఇంజినీరింగు రంగంలోపరిశోధనలపట్లకూడా అత్యంత శ్రద్ధవహించబడుతోంది శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా సంస్థ ఆధ్వర్యం క్రింద కేంద్ర ప్రజారోగ్య ఇంజినీరింగు పరిశోధనా సంస్థను నెలకొల్పాలని యీ మధ్యనే నిర్ణయించబడింది గత పదేళ్ళలోనూ భారత వైద్య పరిశోధనా సంస్థ కూడా పరిసర పారిశుద్ధ్య రక్షణ కార్యక్రమ రంగంలో పరిశోధనలు సాగించేందుకు శ్రద్ధవహిస్తోంది ఆ సంస్థ ఆధ్వర్యం క్రింద బీహారు, కేరళ, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో యీ మధ్యనే కొన్నిపరిశోధనా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి

అంతర్జాతీయ సంస్థలుకూడా యీ కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రభుత్వానికి తోడ్పడుతున్నాయి గత పదేళ్ళలోనూ, పరిశోధనా సంస్థలో సాధించబడినఅభివృద్ధి చాలా గణనీయమైనది

జాతీయ నీటి సరఫరా పారిశుద్ధ్య కార్యక్రమానికి సంబంధించిన అన్ని సమస్యలను చర్చించేందుకుగానూ, 1955 సెప్టెంబరునెలలోనూ 1956 ఆగస్టు నెలలోనూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రజారోగ్య శాఖ ఇంజినీర్ల సమావేశాలను ఢిల్లీలో ఏర్పాటుచేసింది ఆ సమావేశాలుచేసిన సిఫార్సుల ప్రకారం నీటి సరఫరా, మురుగు నీటి పారుదల కార్యక్రమాల నిర్వహణలో వివిధదేశాలు పాటిస్తున్న ప్రమాణాలను గురించి పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించింది ఆ సంఘం భారతదేశానికి అనువైన ప్రమాణాలను రూపొందిస్తుంది ఆ ప్రమాణాల కనుగుణంగా యీ కార్యక్రమం సాగుతుంది

గత పదేళ్ళలోనూ, ముందెన్నడూ లేనంత ఎక్కువగా, పరిసర పారిశుద్ధ్య రక్షణ రంగంపట్ల శ్రద్ధవహించబడుతోంది ఈ రంగంలో మనమింకా ఎంతో అభివృద్ధిని సాధించవలసిఉన్నా, ఇప్పుడు మనం సాధించిన ప్రగతి గణనీయమైనదే

హైద్రాబాద్‌లో ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు కోర్టు ఏర్పాటు

రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సిఫారసు

హైద్రాబాద్, ఏప్రిల్ 10

హైద్రాబాద్ నగరంలో ఉన్న మేజస్ట్రేట్ కోర్టును ప్రెసిడెన్సీ మేజస్ట్రేట్ కోర్టు హోదాకు అభివృద్ధి పరచాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

ఈ సిఫారసును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించేపక్షంలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 21 వ సెక్షనుకు సవరణ తేవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రమును అభ్యర్థించవలసి ఉంటుంది ఆ సెక్షను ప్రకారం ప్రస్తుతం మద్రాసు, కలకత్తా, బొంబాయిల్లో మాత్రమే ప్రెసిడెన్సీ మేజస్ట్రేట్ల నియామకానికి అవకాశం ఉంది

రాష్ట్రాలపునర్నిర్మాణం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత హైద్రాబాద్ నగరంలోను, హైద్రాబాద్ జిల్లాలోను అవసరమవుతున్న న్యాయవిభాగపు స్వరూపాన్ని దృష్టిలో ఉంచుకొని హైకోర్టు ఈసిఫారసు కావించింది (యు పి ఐ)

ఒకే పరిశ్రమకు ఒకే కార్మిక సంఘం

కొన్ని రాజకీయ పార్టీల నినాదమేనని శ్రీ జి సంజీవరెడ్డి

హైదరాబాదు, ఏప్రిల్ 9

ఐ ఎన్ టి. యు సి హైద్రాబాద్ శాఖ అధ్యక్షుడు శ్రీ జి సంజీవరెడ్డి నిర్పూరు రామగుండంలో పర్యటనను ముగించుకొని నిన్న హైద్రాబాద్‌కు వచ్చారు

నిర్పూరులో ఆయనొక కార్మిక సభలో ప్రసంగిస్తూ "ఒకే పరిశ్రమకు ఒకే సంఘం" అనే నినాదాన్ని కొన్ని రాజకీయ పార్టీలే చేస్తాయన్నారు నిజానికి ఆ రాజకీయ పార్టీలే ఈ సూత్రానికి వ్యతిరేకంగా ఏ పరిశ్రమలోనైనా పోటీ సంస్థల్ని నెలకొల్పుతాయి కమ్యూనిస్టుల సంఘాలకు నిర్పూరులో 26 శాతం బలంకూడ లేదన్నారు.

శ్రీ ఆర్ బాబు, ఎన్ బాబు రావు కూడ ఆ సమావేశంలో ప్రసంగించారు

శ్రీ జి సంజీవరెడ్డి రామగుండంలో కూడ ఒక కార్మికసభలో ప్రసంగించారు

మార్కెట్ కమిటీ నుండి లైసెన్సులు

హైదరాబాద్, ఏప్రిల్ 10

హైద్రాబాద్ వ్యవసాయమార్కెట్ల-సవరణ-చట్టములోని 7వ నిబంధన బయిలాలలోని 7-బి బయిలా ననుసరించి హైద్రాబాద్ మార్కెట్‌లో వ్యవసాయ వస్తువులలో వ్యాపారం చేయు వర్తకులునూ, తూకపు దారులును ఏప్రిల్ నెలాఖరులోగా ఉస్మాన్ గంజిలోని మార్కెట్ కమిటీ కార్యాలయము నుండి లైసెన్సులు పొందవలసిఉన్నదని హైద్రాబాద్ మార్కెటు కమిటి చైర్‌మన్ ప్రకటించారు. ఆ తర్వాత జారీచేసే లైసెన్సులమీద ఆలస్యపు రుసుం వసూలు చేయబడుతుంది

రాష్ట్రంలో పంటల నివేదిక

హైద్రాబాద్, ఏప్రిల్ 10

ఆంధ్రప్రదేశ్‌లో యీయేడు కందిపంట విస్తీర్ణం 366100 ఎకరాలని అంచనా, గత సంవత్సరపు అంచనా 870800 ఎకరాలు గత 5 సంవత్సరాల సగటు అంచనా 876900 ఎకరాలు గుంటూరు, కర్నూలు, అనంతపురం, మహబూబ్‌నగర్, నల్లగొండ, ఆదిలాబాద్ జిల్లాలలో యీ పంట చాలా ప్రధానమైనది. శ్రీకాకుళం, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో యీయేటి విస్తీర్ణం తగ్గింది ఇతర జిల్లాలలో యీయేటి విస్తీర్ణం పెరిగింది

కర్నూలు, కడప జిల్లాలలో తప్ప ఆంధ్ర ప్రాంతపు అన్ని జిల్లాలలో పైరు పరిస్థితి సంతృప్తికరంగానే వున్నట్లు వార్తలు ఆ రెండు జిల్లాలలో వానలులేక పంట దెబ్బతిన్నది దిగుబడి తగ్గవచ్చు మెదక్, వరంగల్లు' ఖమ్మంజిల్లాలలో కొన్నిప్రాంతాలలో కంది పైరుకు తెగులు సోకింది

రాగులు వగైరా చిన్న ధాన్యాలు

1957-58 సంవత్సరానికి మొదటి అంచనానుబట్టి రాగులు, జొన్న, చోళ్ళు మొదలైన చిన్నరకం ధాన్యాలు 1957 సెప్టెంబర్ నెలాఖరువరకు 1476,200 ఎకరాలలో వేసినట్లు అంచనా గత సంవత్సరపు విస్తీర్ణపు అంచనా 1,564 2000 ఎకరాలు గత 5 సంవత్సరాల సగటు విస్తీర్ణం 1 488,700 ఎకరాలు తూ. గో. మెదక్ జిల్లాలలో నిరుడు, యీయేడు విస్తీర్ణం సమానమని అంచనా పగో కృష్ణా, నెల్లూరు, కడప, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలలో యీయేడు విస్తీర్ణమే ఎక్కువ, ఇతర జిల్లాలలో నిరుటి విస్తీర్ణం ఎక్కువ

గుంటూరు, కర్నూలు, నెల్లూరు, అనంతపురం, కడప, మహబూబ్‌నగర్ జిల్లాలలో యీ పైర్లు చాలా ప్రధానమైనవి. ఈ జిల్లాలలో 83 శాతంవరకు యీ పంటలు పడుతున్నవి

గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప, హైదరాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, వరంగల్లు, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో వానలులేక యీ పైర్లు దెబ్బతిన్నవి అందువల్ల దిగుబడి తగ్గుతుందని అంచనా. రాష్ట్రంలో మిగిలినచోట్ల యీ పైర్ల పరిస్థితి సంతృప్తికరంగానే వున్నవి

పప్పు ధాన్యములు

ఆంధ్రప్రదేశ్‌లో 1957-58 సంవత్సరానికి మొదటి అంచనా ప్రకారం 289,200 ఎకరాలలో రాలి పప్పు ధాన్యములు వేయబడినవి గత సంవత్సర విస్తీర్ణం 804,800 ఎకరాలు గత 5 సంవత్సరాల సగటు 260,900 ఎకరాలు యీయేటి విస్తీర్ణం నిరుటిమీద 5 శాతం తరుగు గత 5 సంవత్సరాల సగటుమీద 11 శాతం ఎక్కువ కృష్ణా, కడప జిల్లాలలో రాలి పప్పు ధాన్యములులేవు నెల్లూరులో యీయేటి విస్తీర్ణం నిరుటితో సమానం తూగో, కర్నూలు, హైదరాబాదు, నల్లగొండ, వరంగల్లు, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలలో యీయేడు విస్తీర్ణం పెరిగింది ఇతర జిల్లాలలో తగ్గింది

విధి నిర్వహణలో చేసిన నేరానికై ఇంజనీరుకు జైలు శిక్ష

కేంద్ర ప్రభుత్వపు ప్రత్యేకపోలీసు శాఖ దర్యాప్తు కారణంగా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

భోపాల్ పబ్లిక్ వర్క్సు శాఖలో ఒక ఎగ్జిక్యూటివు ఇంజినీరు సుమారు 14,500 రూపాయల సొమ్ము ఖర్చు విషయంలో నేరంచేసినందుకుగాను ఒక సంవత్సరపు కఠిన వరకం శిక్ష అనుభవించాల్సి వచ్చింది ఇండియా యూనియనులో కలియకముందు భోపాల్ ప్రభుత్వం తరపున 1953 లో యీయన ఒక మీరట్ కంపెనీనుంచి మరపాయిఖానాలకు కావలసిన మరలు కొనిన సందర్భంలో తన తమ్ముని పేరిట ఉన్నదంటూ ఒక తప్పుడు కంపెనీకి చిట్టాలెక్కవ్రాయించాడు యీయన తమ్ముణ్ణి కూడా ఇప్పుడు ఆరు నెలల కఠినవరకం అనుభవించాలని కోర్టువారు శిక్షవేశారు

భారత ప్రభుత్వం ప్రత్యేక పోలీసు శాఖవారు యీ విషయం దర్యాప్తు చేసి కేసుపెట్టగా కోర్టువారు యీ యిద్దరికి యిలా శిక్షవేశారు

శ్రీ జి మంగపతిరావునిరశన దీక్ష

హైద్రాబాద్, ఏప్రిల్ 10

గొల్లగూడాస్టేషన్‌లోమాజీస్టేషన్ మాస్టర్ శ్రీ జి మంగపతిరావు, మార్చి 30 వ తేదీ నుండి నిరశన దీక్ష పూనిన విషయం పాఠకులెరిగినదే. ఆయన రవాణా ఉద్యోగుల యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

గత పదేళ్ళుగా రైల్వే క్రమశిక్షణ నిబంధనలు సరిగా అమలుపరచబడలేదనీ ఆయన అపీళ్లకు తీర్పులుఇవ్వబడలేదనీ ప్రధాని నెహ్రూకు ఆఖరుసారిగా ఫిబ్రవరి 15 న అపీలు పంపినా పనిజరుగలేదనీ ఆయన తన నిరశన దీక్షకు కారణంగా వివరించాడు.

ఈ నిరశనదీక్షను గురించి యీనెల 2 వ తేదీన తిరిగి 5 వ తేదీన ప్రధాని నెహ్రూకు, హోం మంత్రి పంత్‌కు, రైల్వేల మంత్రి జగజీవనరాంకు,ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయికి, ప్లానింగ్ మంత్రినందాకు తంతులుపంపబడ్డాయి కూడా

గుమస్తాఉద్యోగాల్ని పట్టభద్రులు కానివారికేయివ్వాలి

అభ్యర్థుల వయస్సుమాత్రం 17-19 మధ్య మాత్రమే ఉండాలని కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

ప్రభుత్వోద్యోగుల్ని రిక్రూటు చేసేటప్పుడు అర్హతల్ని సూచించడానికి నియమించబడిన కమిటీ నివేదికపై ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని గైకొనగలదని హోంమంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ నేడు లోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ అన్నారు

ఉద్యోగాల్ని ఒకటవ గ్రేడు, రెండవ గ్రేడు, గుమస్తా సర్వీసులు అనే మూడు విభాగాలుగా చేయాలని ఆ కమిటీ సిఫారసు చేసినట్లు పంత్ అన్నారు

మొదటి గ్రేడు ఉద్యోగాలకు పట్టభద్రులనే తీసుకొనాలి వారి వయస్సు 21 నుండి 28 వరకూ ఉండాలి రెండవగ్రేడుకు జరిగేపోటీ పరీక్షలో పట్టభద్రులేకే అవకాశమివ్వాలి వయస్సు 19 కి 21 కి మధ్య ఉండాలి గుమస్తా ఉద్యోగాలకు పట్టభద్రులు కానివారినే తీసుకొనాలి వయస్సు 17 నుండి 19 లోగా ఉండాలి

నిమ్నజాతులు, ట్రైబ్స్‌కు వయస్సులో సౌలభ్యంచూపబడాలని పంత్ అన్నారు

ఈ కమిటీ సిఫార్సులపై యేమి నిర్ణయాలు గైకొనబడినా యిప్పటి వారికి యిబ్బందికలిగించబడదని ఆయన నన్నారు వాటిని అమలుజరపడం వెంటనే జరగదనీ కొ

నేడు సా॥ 2-45 గం॥ కు గొప్ప విడుదల

వినోదము ఉల్లాసముల గొల్పు ఉత్తమ కథానిక.

అంజలీ పిక్చర్స్:

'సువర్ణసుందరి'

తా॥ అంజలి, నాగేశ్వర్రావు, రాజసులోచన, సూర్యకళ, రేలంగి, పేకేటిశివరాం, గుమ్మడి.

దర్శకత్వం - వేదాంతం రాఘవయ్య.

నిర్మాత, సంగీతం - ఆదినారాయణరావు.

సాగర్- హైద్రాబాద్.

(Trupix) ఛమ్రియా విడుదల.

4 వ సంయుక్త వారం

రత్నదీప్ పిక్చర్స్ వారి

సాక్షిగోపాల్

తా॥ భారత్‌భూషణ్- మిస్‌నందా- మదన్‌పురి- అచల-

సంగీతము - చిత్రగుప్త.

రాయల్ & కృష్ణ

హైదరాబాద్ హైదరాబాద్.

నేడు 3 ఆటలు - 3-30, 6-30 మరియు 9-30 గం॥

శ్రీ సినికార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

4 వ సంయుక్త వారం

ప్రతివారు తప్పక చూచి ఆనందించండి.

రేడియన్‌టీ మువీస్ వారి

'తీస్రీగల్లి'

తారలు.- శ్యామ, అభిభట్టాచార్య, ప్రేమ్‌అదిబ్, గోవ్, షమ్మి

ప్యాలెస్ మినర్వా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ఆటట సమయములు 3-30, 6 30, 9-30 గం॥

(Trupix) శ్యామసుందర్ రిలీజ్

7 వ సంయుక్త వారం

సిప్పి ఫిలిమ్స్ వారి

'లైట్ హౌస్'

తా॥ అశోక్‌కుమార్. నూతన్, నిగార్, జానీవాకర్,

అశోక్ మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

Trupix] విజయ రిలీజ్.

రేడియో

హైద్రాబాద్

శనివారం ఏప్రిల్ 12

405 4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ). కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 వయొలిన్ యుగళం నిలయ విద్వాంసులు, 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటకసంగీత పాఠం, 8-45 సుగమ్ సంగీత్ (భ), 9-00 ప్రసార సమాప్తి

మ॥ 12-30 చిత్రజగత్ (భ). 12-50 మ-వా, 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-30 చిత్రసీమ (భ), 1-50 తె-వా, 2-00 సుగమసంగీత్ (భ) 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 4-00 బాలానందం రారండి తెనాలి రామకృష్ణుని వినోదాలు గుర్రాన్ని పెంచడం కథ. అనగా అనగా, టెలూన్ పాట, వేమనపద్యాలు చిటపటలు, మీ పకపకలు, 4-30 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? కలసిమెలసి ప్రబోధగేయం గ్రామ సౌభాగ్యము- అధికాహారోత్పత్తి ప్రసంగము, ఫిల్ము గీతాలు (భ), వసంత ఋతు వర్ణన కావ్యగానము, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ గోష్ఠిగానము, 7-30 కృత్రిమ ఉపగ్రహము ప్రసంగము (విజయవాడ నుండి రిలే) 7-40 విరామసంగీతము, 7-45 ప్రకటింపబడును, 8-00 ఆంగ్ల ప్రసంగము, 8-15 సంస్కృత సాహిత్యమే రౌద్ర బౌర్ రస్ ప్రసంగము (హిందీ), 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 వాద్యబృందము (భ), 8-45 గీతావళి (భ), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 ప్రసారసమాప్తి

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం (ఎ భ). 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తి రంజని (భ), 7-00 తె-వా, 7-15 చల్లపల్లి రామచంద్రశాస్త్రి 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1-00 వనితావాణి విషమావస్థలలో వివేకము సంసారములో ప్రసంగము పి భానుమతి సర్వోదయము భూదానము చర్చ "చెప్తా వింటారా" మంగళం 1-30 శాస్త్రీయ సంగీత్ (భ), 1.40 హిందీలో వార్తలు, 1-50 తెలుగు వార్తలు, 2-00 బొమ్మరిల్లు రారండి తపాలసంచి గుండెదుడుకు గాంధీగాథ పద్యం పోటీ మనపాట చిలుకపలుకులు సెలవు 3-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కృత్రిమ ఉపగ్రహము ప్రసంగము 7-40 విరామవాద్య సంగీతం, 7-50 వార్తా ప్రదర్శిని 8-00 చల్లపల్లికృష్ణమూర్తి 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 సుగమ్ సంగీత్ (భ), 9-00 అం-వా, 9-15 హాస్యవల్లరి తమాషాలు, తబ్బిబ్బులు రచన వింజమూరి శివరామరావు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైద్రాబాద్ మ్యూజియంలో కొన్ని విభాగాల తొలగింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 10

సమకాలిక చిత్రకళ, అంతర్జాతీయ శిశు చిత్రకళలకు చెందిన విభాగాలను హైద్రాబాద్ మ్యూజియంనుండి తొలగిస్తున్నారు,

అంతేకాకుండా 14 వ తేదీ సోమవారంనుండి మ్యూజియం వస్తువులను మరోచోటికి తరలిస్తున్న కారణంగా వారంరోజులు మ్యూజియం మూసివేయబడి ఉంటుంది

For Sewing at Home USHA You must Own.

SEWING MACHINE

THE JAY ENGINEERING WORKS LTD

DHARURIA CALCUTTA 31

ఉషాకుట్టుమిషనులు

సులభమయిన వాయిదాలపై కొనండి, చాలా అనుకూలమైన షరతులు

వివరములకు సోల్ ఏజంట్లను సంప్రదించండి -

"నథూలాల్‌జి"

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఫోన్ 3415) గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్ (ఫోన్ 5118)

ఉషాసీవింగ్ కేంద్రములు

(1) సుల్తాన్‌బజార్, గణేశ్ మెడికల్‌హాల్ ఎదుట (2) రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.

(A.A) ఎంప్రాయిడరీ సీవింగ్

పార్లమెంటు ప్రశ్నోత్తరాలు

రాష్ట్రాలకు ఎరువుల పంపిణీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

1958-59 సంవత్సరంలో వివిధ రాష్ట్రాలకు 453,619 టన్నుల అమ్మోనియా సల్ఫేటును, 56,874 టన్నుల యూరియాను, 98 607 టన్నుల అమ్మోనియం సల్ఫేటు నైట్రేటును 35,418 టన్నుల కాల్షియం అమ్మోనియం నైట్రేటును పంపిణీచేయ తలపెట్టబడింది

లోకసభలో శ్రీరాజగోపాలాచారి ప్రభృతులు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ లిఖిత పూర్వకంగా సమాధానం చెపుతూ పైసమాచారం తెలియజేశారు

1957-58వ సంవత్సరంలో 1958 మార్చి 15వ తేదీ వరకు క్రిందివిధంగా ఎరువులు పంపిణీ చేయబడ్డాయని కూడా మంత్రి అన్నారు

అమ్మోనియా సల్ఫేటు 5,36 474 టన్నులు

యూరియా 43 320 టన్నులు

అమ్మోనియం సల్ఫేటు నైట్రేటు 19 458 టన్నులు

కాల్షియం అమ్మోనియంనైట్రేటు 6,573 టన్నులు

సహకార వ్యవసాయ క్షేత్రాలు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో 3,000 సహకార వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పాలని జాతీయాభివృద్ధి సంస్థ స్థాయీసంఘం సిఫార్సు చేసింది

లోకసభలో శ్రీ హేమరాజ్ అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్ లిఖిత పూర్వకంగా పైసమాధానం ఇచ్చారు అందుకు రాష్ట్రాల వారీగా లక్ష్యాలు నిర్ణయించబడలేదని కూడా ఆయన అన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు "1958-59వ సంవత్సరంలో 530 సహకార వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పాలని లక్ష్యం నిర్ణయించబడింది ఆంధ్రప్రదేశ్‌లో 6, కేరళలో 10, మద్రాసులో 15, మధ్యప్రదేశ్‌లో 100, ఉత్తరప్రదేశ్‌లో 20, బొంబాయిలో 25, మైసూరులో 100, పంజాబులో 70, రాజస్థాన్‌లో 4, ఢిల్లీలో ఒకటి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకటి, అస్సాంలో 20, బీహారులో 60, ఒరిస్సాలో 18, పశ్చిమ బెంగాల్ 75, త్రిపురాలో 10 చొప్పున ఆ క్షేత్రాలను నెలకొల్పాలని లక్ష్యం నిర్ణయించబడింది"

దేశీయ వైద్య విధానాల అభివృద్ధి

ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్యాలనభివృద్ధి చేయడానికి, ప్రకృతి చికిత్సను ప్రోత్సహించడానికి గాను ద్వితీయ ప్రణాళిక కాలంలో ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ డి పి కర్మార్కర్ లోకసభలో శ్రీ తంగమణి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చారు

ఆ రంగంలో పరిశోధనలు సాగించేందుకుకూడా గ్రాంట్లు యివ్వబడుతున్నాయని మద్రాసులోని దేశీయ వైద్యకళాశాలకు 1957-58వ సంవత్సరంలో 20 వేల రూపాయలు గ్రాంటు మంజూరు చేయబడిందని కూడా మంత్రి అన్నారు

దాయాల శిక్షణ

దాయాల శిక్షణ నిమిత్తం ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఒక పథకం నిర్వహించబడుతోంది ఆ పథకం నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుంది

లోకసభలో శ్రీ ఆర్ సి మాజీ అడిగిన ఒక ప్రశ్నకు వ్రాతమూలకముగా బదులు చెబుతూ కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి పి, కర్మార్కర్ పైసమాధానం తెలియజేశారు

ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం క్రింద అప్పుడే 880 మంది దాయాలు శిక్షణ పొందారని మరో 720 మంది తర్ఫీదు పొందుతున్నారని చెన్నరాష్ట్రంలో కూడా 152 మంది దాయాలు శిక్షణ పొందారని మంత్రి వివరించారు

బొంబాయి, ఒరిస్సా రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, బీహారు రాష్ట్రాల్లో కూడా యీ పథకం క్రింద దాయాలకు శిక్షణ గరపబడుతోందని మంత్రి తెలియజేశారు

ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యా వ్యయం

ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లోనూ, ఉన్నత విద్యా సంస్థలలోను 1955-56 లో ఒక్కొక్క విద్యార్థి క్రింద ఏడాదికి వగటున వరుసగా 28 4 రూ 62 2 రూ. 436 1 రూ ఖర్చుఅయిందనీ, ఈఖర్చు లోఇండియా ప్రభుత్వంవరుసగా 8 4,0 9 12 8 శాతం భరించిందనీ, విద్యాశాఖమంత్రి డా॥ కె ఎల్ శ్రీమాలి, లోకసభలో శ్రీ బి పి సింహ ప్రశ్నకు జవాబిచ్చారు

ఇండియాలో సాగుతున్న విద్యా విషయక సర్వేను గురించి శ్రీ ఎస్ ఆర్. మునిసామి వేసినప్రశ్నకు ఒక విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె ఎల్ శ్రీమాలి, లిఖితంగా జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్, అస్సాం బీహారు, జమ్ము-కాశ్మీరు, కేరళ, మద్రాసు, మైసూరు, రాజస్థాన్‌లలో ప్రత్యక్ష పరిశీలనలు పూర్తిచేయబడ్డాయనీ, మిగత రాష్ట్రాలలో కూడా యీ పనిని త్వరలో పూర్తిచేయడానికి కృషి జరుగుతున్నదనీ తెలియజేశారు ఇండియా ప్రభుత్వం యొక్క ఆర్థిక సహాయంతో పర్యవేక్షణకింద రాష్ట్రప్రభుత్వాలు యీ సర్వేను నిర్వహిస్తున్నాయని ప్రశ్నలోని మరో భాగానికి జవాబుగా ఆయన తెలియజేశారు

బోనసు వాటాలు

1956-57 వ ఆర్థిక సంవత్సరంలో బోనసు వాటాలపై మొత్తం 28 6 లక్షల రూ. పన్ను విధించబడిందనీ, 1957-58 లో 1958 ఫిబ్రవరి వరకు 164 4 లక్షల రూ పన్ను వేయబడిందనీ, కాగా 1958-59 ఆర్థిక సంవత్సరంలో యీపన్నుద్వారా 150 లక్షల రూ రాగలదని అంచనా వేయబడిందనీ, ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి లోకసభలో శ్రీరామనాథన్ చెట్టియారు ప్రశ్నకు జవాబిచ్చారు

ఇండియాలో విదేశీ పెట్టుబడుల

1955వ సంవత్సరాంతం నాటికి ఇండియాలో పబ్లిక్ రంగంలో 0 63 కోట్లు, ప్రైవేటు రంగంలో 490 01 కోట్లు విదేశ పెట్టుబడి పెట్టబడి ఉన్నట్లు శ్రీ రఘునాథ్‌సింగ్, మరి ఇద్దరు సభ్యులు వేసిన ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు

ఉక్కు ఉత్పత్తికి బొగ్గు

జెమ్‌షెడ్‌పూర్‌లో ఉక్కును ఉత్పత్తి చేయడానికి ఆయా ప్రాంతాలలో స్థానికంగా లభించే పరకాలైనా పారిశ్రామికేతర బొగ్గు పనికి వస్తుందో తెలుసుకునేందుకు ఒక నమూనా యంత్రాగారాన్ని నెలకొల్పడానికి ఒక పథకం ఖాయపరచబడింది ఈ యంత్రాగారాన్ని నెలకొల్పే నిమిత్తం ఒక జర్మన్ వ్యాపార సంస్థకు ఆర్డర్లు యివ్వబడ్డాయిఅని ఉక్కు గనులు ఇంధనంశాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ లోకసభలో శ్రీ రామకృష్ణన్ ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ

273 క్లినిక్‌లు యింతవరకూ తెరవబడినవని కర్మార్కర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ఆరోగ్య మంత్రి శ్రీ డి పి కర్మార్కర్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ సంతాన నిరోధం గురించి ప్రచారంచేసేందుకు గ్రామీణ ప్రాంతాలలో యింతవరకూ 273 కుటుంబ నియంత్రణ క్లినిక్‌లు నెలకొల్పబడ్డాయనీ, వీటికి రాష్ట్ర ప్రభుత్వాలూ' వాలంటరీ సంస్థలూ రు 3 9 లక్షల్ని మంజూరిచేసినవనీ అన్నారు

సంకల్పించబడిన 2000 కేంద్రాలలో 273 మాత్రమే పెంధుకు నెలకొల్పబడినవని యు పి, మధ్యప్రదేశ్ కాశ్మీర్‌లలో అసలు ఒక కేంద్రంకూడ నెలకొల్పబడలేదనీ భక్తదర్శన్ అనగా అది ఆయారాష్ట్రాల పై అక్కడ సంఘ సేవకులు లభ్యంకావడంపై ఆధారపడి ఉండునని శ్రీకర్మార్కర్ అన్నారు

డా॥ సుశీలానయ్యర్ ప్రశ్నకు జవాబిస్తూ కుటుంబ నియంత్రణ బోర్డు సిఫార్సుల ననుసరించి ప్రభుత్వం కొన్ని కేంద్రాలలో లేడీడాక్టర్లను నియమించనదన్నారు కాని అట్టి లేడీ డాక్టర్లు లభించక బీహార్ యు పి లు అలా నియమించలేదు

నల్గురు కాంగ్రెసు కౌన్సిలర్లకు సంజాయిషీ నోటీసులు

సికింద్రాబాద్ కార్పొరేషన్ వ్యవహారాలలో క్రమ వ్యతిరేక ప్రవర్తన

సికింద్రాబాద్, ఏప్రిల్ 10

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యవర్గం గత ఆదివారం నాడు సమావేశమై సికింద్రాబాద్ మేయర్ శ్రీ అన్నం విశ్వనాథరావు పై అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తూ ఓటుచేసిన క్రమ శిక్షణను వ్యతిరేకించినందులకు ఎందుకు చర్యతీసుకోరాదో సంజాయిషీ ఇచ్చుకోవలసిందిగా మున్సిపల్ స్థాయీ సంఘ సభ్యులు నల్గురికి నోటీసులిచ్చింది

ఆ నోటీసులిచ్చబడిన నల్గురు మున్సిపల్ స్థాయీ సంఘ సభ్యులు వీరు

శ్రీ ఎ సర్దార్ సింగ్ (వైర్మన్), శ్రీ ఎ నారాయణస్వామి (డిప్యూటీ మేయర్), శ్రీ సి ఆర్ కృష్ణారావు, శ్రీ జి అచ్చయ్య

సంజాయిషీలు 15 వ తేదీలోగా కోరబడ్డాయి

కాంగ్రెసు కౌన్సిలర్ల క్రమ వ్యతిరేక ఆచరణను తీవ్రంగా విచారించి చర్యతీసుకోవాలనికోరుతూ వివరంగా ఒక నివేదిక ఎ పి. సి సి కి కూడా డి. సి సి పంపించింది.

నాణ్యమైన 8 వ సంయుక్త వారము

గేవాకలర్ దృశ్యములతో, అనేక ట్రిక్ సీనులతో, మనోరంజకముగా తయారైన గొప్పభక్తి దాయకమైనచిత్రం

బసంత్ పిక్చర్సు వారి

శ్రీరామభక్త హనుమాన్

(తెలుగు)

(సంపూర్ణ రామాయణము యొక్క 1½ రీల్ గేవాకలర్‌లో చూపబడుచున్నది)

రీగల్ చిత్రా టాకీస్

ఖైరతాబాద్. సికింద్రాబాద్

నేడు 3 ఆటలు 3-30, 6-30, 9-30 గం॥

మార్కండేయ- వరంగల్.

(Cima) (పూర్ణా వారి విడుదల)

8 వ సంయుక్త వారము

ఈ సంవత్సరము వెలువడిన తెలుగు చిత్రములన్నిటిలో

భూకైలాస్

మిక్కిలిఉత్తమమైన చిత్రమని ప్రజలెందుకు చెప్పుకొనుచున్నారంటే!

(1) కథ ఉత్తమమైనది
(2) ఉన్నతకళాకారులచే అద్భుతనృత్యములు
(3) ఆహ్లాదకరమైన సంగీతము
(4) గొప్ప స్పెక్టాక్యులర్ విలువ

ప్రతి మానవుడు చూడవలసిన చిత్రం

మీ కుటుంబములు, స్నేహితులతో త్వరపడండి

కమల్ అలంకార్ లక్ష్మి

హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్.

నేడు 3 ఆటలు 2-30, 6 0, 9-30 గం॥

(Trupix) కర్నాటక్ విడుదల.

HUNS DEWAN BISCUITS

ప్రకటన

హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, జిల్లాలలో మా ఉత్పత్తులకు డిస్ట్రిబ్యూటర్లగా ఈ క్రింది వారిని నియమించినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

మెసర్స్

నూరుద్దీన్ కర్మాలి అండ్ కం.

HUNS DEWAN & CO., BYCULLA, BOMBAY-8

ND 071

హన్స్‌దేవన్ అండ్ కం. బైకుల్లా, బాంబె-8

సైజులలో కట్ పీసులు

కోట్లు- ప్యాంట్లు- షేర్‌వానీలు- మరియు బుష్‌షర్టుల కొరకు

ఉలెన్- సిల్కు- నూలు దుస్తులలో,

ధరలు ఆశ్చర్యముకలిగించునవి- వస్తువులు ఆరాధించునవి.

ఆర్. పి. వర్మా

(A A) పత్తర్‌గట్టి, హైదరాబాద్.

16 వ మహత్తర వారము

ఫిల్మ్ స్థాన్ వారి

'తుమ్‌సా నహీ దేఖ్'

తా॥ షమ్మికపూర్, అమితా, బి యం వ్యాస్

సంగీతం.- ఓ. పి. నయ్యర్.

దిల్‌షాద్- హైద్రాబాద్.

నేడు 3 ఆటలు, 3-30, 6 30, 9-30 గం॥

దీపక్- లాతూర్- 3 వ వారం

Cima) ఫిల్మ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

గ్రామవార్తలు

ఇల్లెందు తాలూకాలో హరిజన సమావేశం

ఖమ్మం, ఏప్రిల్ 9

ఇల్లెందు తాలూకా హరిజన సంఘ సర్వసభ్యసమావేశం ఏప్రిల్ 4వ తేదీన సీమలపాడు గ్రామంలో జరిగింది సుమారు 200 మంది ప్రతినిధులు ఆ సమావేశంలో పాల్గొన్నారు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి ధామస్ వార్షిక నివేదికను చదవుతూ కొత్తగూడెం డివిజన్‌కు హరిజన సంఘాన్ని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వివరించారు, శ్రీ వర్సా దుర్గాప్రసాద్ రావు అధ్యక్షుడుగా, శ్రీ వి ధామస్ కార్యదర్శిగా సంఘ శాఖ నెలకొల్పబడింది మే మొదటివారంలో కొత్తగూడెంలో హరిజన మహాసభను జరపడానికి నిర్ణయించబడింది

ప్రకటన

గాజంగి గంగారాం వయస్సు 30 సం॥ వ॥ ఆళన్న వేంపేట గ్రామంతాలూకా మెట్టుపల్లి జిల్లా కరీంనగరంగారు తేది 10-3-58 రోజున బొంబాయి పోవుటకు యింటినుండి బయలుదేరి యింత వరకు బొంబాయి చేరుకోనందున జాడ తెలియక అతని కొరకై అతని భార్య నిద్రాహారాలు మాని చాల పరితపించుచున్నది ఈ విషయము తెల్సినది మొదలు అతని బంధువులు బొంబాయి మొదలగు ఎన్నియో ప్రదేశములకు వెళ్లి వెతికిరి కాని యింతవరకు జాడ తెలియనందున నిరాశగానున్నారు. ఇట్లు పోవుటకు కారణమేమో తెలియదు. కావున వెంటనే ఇంటికి రావలసినది

ఎవరికైన పై ఫోటోలో గల వ్యక్తి కనుపించిన లేక జాడ తెల్సిన వెంటనే ఈ క్రింది అడ్రసుకు తెల్పిన లేక తీసుకొని వచ్చినారు 100/- (వంద రూపాయల) బహుమానము, ఖర్చులు యివ్వబడును.

ఇట్లు
జి. బూమయ్య
పో॥ మెట్టుపల్లి,
జిల్లా కరీంనగరం

పెంబంకి జాతరలో అస్పృశ్యతా నివారణ ప్రచారము

కరీంనగరం, ఏప్రిల్ 9

గత శనివారం రాత్రి కరీంనగరం తాలూకాకు చెందిన బెజ్జంకిలో జాతర సందర్భమున తోటపల్లి హరిజన సేవా సంఘమువారుమున బహిరంగసభ జరిపి అస్పృశ్యతా నివారణగూర్చి ప్రచారము గావింపబడెను శ్రీ బి వేంకట రామారావు (హరిజన సేవాసంఘాధ్యక్షులు) ఈసభకు అధ్యక్షత వహించిరి

శ్రీమతి నాగలక్ష్మి (భారతీయ మహిళా సమాజ అధ్యక్షురాలు కరీంనగరం జిల్లా) ఉపన్యసించిన తర్వాత శ్రీయుతులు సి వి. కృష్ణారావు (సోషల్ సర్వీస్ ఇన్‌స్పెక్టర్), వి. రాములు జిల్లా (వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షులు), కె.వి లక్ష్మారెడ్డి (సోషలిస్టుపార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి), దయ్యాల బాలయ్య (ఉన్ని సహకార సంఘాధ్యక్షులు), సి మల్లారెడ్డి (జిల్లా విద్యార్థి సంఘ నాయకులు), హరిజన సంఘ కార్యకర్తలు శ్రీ బి తుక్కారావు (సంఘ ఉపాధ్యక్షులు), బి కొండల్ రావు (సంఘ సంయుక్త కార్యదర్శి) ఉపన్యసించిరి శ్రీయుతులు యస్. రమేశ్ గేయములు పాడిరి

శ్రీ బి వెంకట రామారావు ఉపన్యసిస్తూ హరిజనసేవా సంఘము రాత్రి పాఠశాలల ద్వారా తదితర కార్యక్రమములద్వారా నిర్వహిస్తున్న కృషిని వివరించారు అంటరానితనమును నిర్మూలించుటకై అందరుపాటుబడవలెననియు దేవాలయములోప్రవేశించుటకై హరిజనులు ముందంజ వేయవలెననియు అందుకు ప్రభుత్వము చట్టములను అమలుపరుచుటకై కృషి చేయుచున్నదనియు దానితో హరిజనులు లాభపడవలెననియన్నారు. శ్రీ టి. జానకి రామారావు (సంఘ కార్యదర్శి) మాట్లాడుతూ సేవా భావముగల వారందరు సంఘ సభ్యులుగా చేరి అస్పృశ్యతా నివారణకై పాటుబడు ఈ ఉద్యమాన్ని బలపత్తరం చేయాలని కోరుతూ సభలో పాల్గొన్న వారందరికి కృతజ్ఞతలు వెల్లడించారు.

సంఘము పక్షమున స్వచ్ఛంద సేవకులు ఊరేగింపుదీసి హరిజనులు దేవాలయములో ప్రవేశించుటకు ప్రబోధము చేసినారు.

దయ్యాలు, మెస్మరిజంపై ఉపన్యాసం

హైద్రాబాద్, ఏప్రిల్ 10

ఇండోనీషియానుండివర్లందువరకు పర్యటనచేసి అనేక అనుభవాలను పొందిన శ్రీ జె ఎస్. పైవాదత్ 11వ తేదీ సాయంత్రం 6-15 లకు వై. ఎం సి ఏ హాలులో దయ్యాలు, భూతాలు, మెస్మరిజం అను అంశాలను గూర్చి ప్రసంగిస్తారు

రజక సంఘ శాఖ స్థాపన

పెద్దపెండ్యాల, ఏప్రిల్ 10

హైద్రాబాద్ రాష్ట్ర రజక సంఘ శాఖ ఒకటి నాల్గో తేదీన పెద్దపెండ్యాలలో ఏర్పాటయింది అధ్యక్షుడుగా శ్రీ వంగపల్లి వీరేశం, ఉపాధ్యక్షుడుగా శ్రీ నేరెల్ల బుచ్చి వెంకయ్య, కార్యదర్శిగా యస్. బాలనరసయ్య సహాయ కార్యదర్శిగా ఎన్ మల్లయ్య మరో ఇద్దరు సభ్యులు ఎన్నికయ్యారు

అఖిలభారత ధోబీ మహాసభ కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్ స్వామి యీ సమావేశంలో ప్రత్యేకాహ్వానితుడుగా పాల్గొని రజకుల్లో సమైక్యతను గూర్చి ప్రబోధించారు.

నీటిపారుదల సౌకర్యాల అభివృద్ధి

గ్రామస్థులకు ప్లానింగ్ మంత్రి విజ్ఞప్తి

హైద్రాబాద్, ఏప్రిల్ 9

ఏప్రియల్ 6వ తేదీ సాయంత్రం నుండి 8వ తేదీ సాయంత్రంవరకు ప్లానింగ్ అభివృద్ధిశాఖామాత్యులు శ్రీ వి బి. రాజు జడచర్ల, బడేపల్లి, మన్నూరు, ఆమనగల్లు ప్రాంతాలు పర్యటించి అక్కడి సాంఘిక సంక్షేమ కేంద్రాలు, ప్రసూతిశాల, యన్ ఇ యస్ బ్లాకు ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, అభివృద్ధి కార్యక్రమాలు ఎంత త్వరితగతిలో జరుగుతున్నవో గమనించారు.

జడచర్లలోని సంక్షేమ విస్తరణ కేంద్రంలో మహిళలకు చేతివృత్తులలో శిక్షణ గరపబడుతున్నది మంత్రి యీ కేంద్రాన్ని పరిశీలించినఅనంతరం బడేపల్లిలో రాష్ట్రీయ మహిళా సమాజానికి చెందిన ప్రసూతిశాలను సందర్శించారు ప్రసూతిశాలలో అవసరమైన ఆధునిక సామగ్రి అంతా వున్నప్పటికీ లేడీ డాక్టరులేనందున, ఎక్కువమంది ప్రజలు యిక్కడికి రావటంలేదని శ్రీమతి శాంతాబాయి (ఎం ఎల్ ఏ) తెలియజేసింది యింకా యితర సౌకర్యాలు కల్పించుటకై యీ ప్రసూతిశాలను వైద్యశాఖాధికారులే తీసుకొనినిర్వహిస్తే బాగుంటుందని మంత్రి సూచించారు ఆ విధంగా ఆయన విజిటర్స్ పుస్తకంలో తన అభిప్రాయం గూడా వ్రాశారు.

తమ గ్రామంలో మంచి నీటి సదుపాయాలు లేక చాలా యిబ్బందిపడుతున్నామని బడేపల్లి గ్రామ ప్రముఖులు కొందరు ఆయనకు విన్నవించుకొన్నారు, మీనాంబరవాగును గనుక వినియోగపరుచుకుంటే, యీ సమస్య పరిష్కారమవుతుందని కూడా వారు సూచించారు తమ తాలూకాకు ఒక యన్. ఇ యస్. బ్లాకును మంజూరు చేయవలసిందని వారు మంత్రిని కోరారు. నీటి సప్లయి కావాలని కోరుతూ కలెక్టరుకు ప్రతిపాదనచేయవలసిందనీ, ఆయన దానిని ప్రభుత్వానికి సమర్పించి మంజూరు చేయించుటకు తగు చర్యలు గైకొనగలడనీ మంత్రి గ్రామస్థులకు సలహాఇచ్చారు. పోతే యన్ ఇ యస్ బ్లాకు విషయం ప్రస్తావిస్తూ రాష్ట్రంలోని ప్రతితాలూకాను యన్ ఇ యస్. బ్లాకుప్రాంతాల పరిధిలోనికి తెచ్చుటయే ప్రభుత్వ విధానమని ఆయన చెప్పారు. తగిన సమయం వచ్చినప్పుడు, యీతాలూకా విషయం కూడా తప్పక పరిశీలింపబడగలదని మంత్రి గ్రామస్థులకుహామీ యిచ్చారు

ప్రసూతిశాలను సందర్శించిన అనంతరం శ్రీ వి.బి రాజు మన్నూరుకు వెళ్లారు. మన్నూరు లంబాడీ, చెంచులు వగైరా గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతము. మంచినీటి బావులు, వ్యవసాయపు బావులు నిర్మించినట్లయితేతమసమస్యలు చాలావరకు పరిష్కారం కాగలవనిగిరిజనులుమంత్రికి నివేదించుకున్నారు. కనీసం నిర్మాణపు ఖర్చులలో నాల్గవ వంతు శ్రమరూపంలో భరించటానికి సిద్ధంగావుండవలసిందని మంత్రి గిరిజనులనుకోరారు ఈసూచనకు గిరిజనులందరూ అంగీకరించారు కొందరు పరిసర గ్రామస్థులు వచ్చి తమ గ్రామాలలో గండ్లుపడిన చెరువులు మరమ్మతు చేయించవలసిందని కోరారు చెంచు లంబాడీ ప్రజలతో మాట్లాడిన అనంతరం, గిరిజనుల గ్రామ పాఠశాలను మంత్రి సందర్శించారు

ఆమనగల్లులో బహిరంగ సభలో ప్రసంగిస్తూ రైతుల జీవన పరిస్థితులను మెరుగుపరచటానికి అవసరమైన చర్యలన్నిటినీ తీసుకోటానికి ప్రభుత్వం సిద్ధముగా వున్నదని ప్లానింగ్ మంత్రి ప్రకటించారు అరంభంలో బ్లాకు అభివృద్ధి పంచుఉపాధ్యక్షుడు శ్రీయల్. వెంకటరెడ్డి, మంత్రికి స్వాగతమిస్తూ ఆ బ్లాకులో జరిగిన అభివృద్ధిని సమీక్షిస్తూ ప్రసంగించారు

గ్రామ పంచాయితీ బోర్డు, చేనేత సహకార సంఘం మంత్రికి సన్మాన పత్రం సమర్పించాయి వాటికిసమాధానమిస్తూ శ్రీ వి బి రాజు సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార మార్గాలు అన్వేషించటానికే బ్లాకు ప్లానింగ్ సంఘాలు ఏర్పాటు చేయబడినవని పేర్కొన్నారు ప్రసంగం కొనసాగిస్తూ కృష్ణా, గోదావరి, డెల్టాలలోని రైతుకు, తెలంగాణా రైతుకంటే ఎక్కువగా దిగుబడిసాధించే అవకాశం వున్నదనీ, శాస్త్రీయ వ్యవసాయవిధానాలను అనుసరిస్తే యిక్కడి రైతులు కూడా యకరానికిదిగుబడి హెచ్చించుకోవచ్చుననీ మంత్రి సూచించారు పాతచెరువులు మరమ్మతు చేసుకొనుటలోనూ, కొత్తవి నిర్మించుకొనుటలోనూ గ్రామస్థులందరూ కలిసికట్టుగా పనిచేసి, వాననీరు వృథాకాకుండా చేసుకోగలిగితే అదిగ్రామాభ్యుదయానికి శుభ ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు వాన మబ్బులమీద ఆధారపడినంత కాలం, మనం అభివృద్ధి సాధించలేమని ఆయన గ్రామస్థులను హెచ్చరించారు.

ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతమగుటచేత ప్లానింగ్ మంత్రి యిక్కడి సమస్యల పరిష్కారము పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించగలరనే ఆశాభావమును శ్రీమతిశాంతాబాయి వ్యక్తపరిచారు.

బహిరంగ సభానంతరం, నిల్కుచేనేత సంఘంవారి విక్రయశాలనూ, చేనేత సహకార సంఘమును మంత్రి సందర్శించారు

ప్రధానకార్యదర్శిపదవికిఅల్లూరి రాజీనామాయిచ్చారట

కాని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీఢేబర్ దానిని ఆమోదించలేదని ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాద్, ఏప్రిల్ 10

కేంద్ర ఆహారమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌ను కలసి ఆయనతో బియ్యం సేకరణ విధానం, ధర విషయమై చర్చలు జరిపే నిమిత్తం ఏప్రిల్ నెల మొదటివారంలో తాను ఢిల్లీ వెళ్ళాలనుకొన్నానని ముఖ్యమంత్రి శ్రీసిలం సంజీవరెడ్డి నేడు విలేఖరులగోష్ఠిలో అన్నారు. కాని బక్షీగులాం మహ్మద్ హైద్రాబాదు రాక వలన తన పర్యటనను వాయిదా వేసుకొన్నానన్నారు తన ఢిల్లీ పర్యటనకు రాజకీయ ప్రమేయం లేదనీ, కాంగ్రెసు అధిష్ఠానవర్గం తనను పిలవలేదనీ ముఖ్యమంత్రి అన్నారు

ప్రస్తుతం కేంద్రమే స్వతంత్రంగా నిర్ణీత ధరకు సర్కార్లలో ధాన్యసేకరణను కావిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు. సేకరణను సక్రమంగా జరిపించడం ఎలా? అనే ప్రశ్నను పరిశీలించవలసి ఉందన్నారు

ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రమై నందున యిక్కడి సమస్య యితర రాష్ట్రాలలోని సమస్యల వంటివి కాదన్నారు భారత ప్రభుత్వ ధరల విధానంలో కొంత సర్దుబాటు అవసరమని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది

శ్రీఅల్లూరి ఆరోగ్యం

తన అనారోగ్య కారణంగా రాజీనామా యివ్వగోరుతున్నానని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీయు ఎన్ ఢేబర్‌కు వ్రాసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు అది సమంజసమేనని తానూ భావించానన్నారు కాని కాంగ్రెసు అధ్యక్షుడు ఆ రాజీనామాను ఆమోదించక పదవిలోనే ఉండుమన్నారు

శ్రీ అల్లూరి ఆరోగ్యం బాగుపడుతున్నదనీ, ఆయనను విశాఖపట్టాణం అనుపత్రికి మార్పించే విషయం తాను వైద్యశాఖల డైరెక్టరుతో 13వ తేదీన విశాఖపట్టాణం వెళ్ళిన తరువాత నిర్ణయిస్తామనీ అన్నారు, శ్రీ అల్లూరి యిప్పుడు శ్రీనగర్ వెళ్ళే అవకాశం లేదన్నారు

కార్మికశాఖ రద్దు

కార్మికశాఖను హోంశాఖలో విలీనం చేయడం వలన వచ్చిన విమర్శల్ని ప్రస్తావించి ఆరోగ్యశాఖను స్థానిక స్వపరిపాలనాశాఖలో కలిపితే ఆరోగ్యశాఖకు ఏమీనష్టం కలగలేదనీ, అలాగే యిప్పుడు కార్మికులకూ నష్టం కలగదనీ అన్నారు పొదుపు నిమిత్తం ఈ చర్య గైకొనబడింది హోంశాఖ కార్యదర్శిని కార్మికశాఖ కార్యదర్శి అంటే విమర్శకులకు సంతృప్తి కలిగితే తనకు అభ్యంతరం లేదని నవ్వుతూ ముఖ్యమంత్రి అన్నారు

విశ్వవిద్యాలయ బిల్లు

వైస్ ఛాన్సలర్ పదవికి ఎన్నిక జరిగే పద్ధతి మంచిది కాదనీ ఉస్మానియా పద్ధతిపై ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల చార్టర్లు మార్పబడుతాయనీ ముఖ్యమంత్రి అన్నారు ఈ మార్పు విద్యార్థులను సంతృప్తి పరచడంలేదని చెప్పగా వైస్‌ఛాన్సలర్ ఎన్నిక పద్ధతితో విద్యార్థులకు ఏమీ సంబంధమున్నట్లో తనకు అవగాహన కావడంలేదన్నారు ప్రముఖ వ్యక్తినే ప్రభుత్వం వైస్‌ఛాన్సలర్ పదవికి ఎన్నుకొంటుందన్నారు ఉస్మానియా విద్యార్థుల వాదం తనకు అవగాహన కావడంలేదన్నారు అయినా ఈ బిల్లును రూపొందించిన కమిటీలో శ్రీ కె వి రంగారెడ్డి, శ్రీ జె వి నర్సింగరావుకూడ సభ్యులేనన్నారు

ప్రో ఛాన్సలర్ పదవి విశ్వవిద్యాలయం, ప్రభుత్వానికీ మధ్య ఉండవలసిన పదవిఅనీ అది అనవసరమని భావించబడితే శాసనసభ దానిని సవరించ వచ్చుననీ అన్నారు

శాసనసభ్యుల పర్యటన

శాసన సభ్యులు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పర్యటించే ఏర్పాట్లు చేయాలని శ్రీ జెజవాడ గోపాలరెడ్డి గత శాసన సభా సమావేశం చివరిరోజున చేసిన సూచనను ముఖ్యమంత్రి అంగీకరించారు ఈ విషయమై వివరాల్ని రూపొందించుమని ప్లానింగ్‌మంత్రికి చెప్పానన్నారు

ప్రభుత్వ కార్యాలయాల పని గంటల్ని ప్రస్తుతంగల 10-30 నుండి 5 వరకూ గాక ఉదయం 11 నుండి 5 గంటలవరకూ మార్చాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు

(ఎ ఎన్ ఎస్)

సందర్శించారు

యు.పి. ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 10

యు పి శాసనసభకు మాకధహో నియోజక వర్గంనుండి జరిగిన ఉపఎన్నికలో యు పి మాజీ ఆహార మంత్రి పి. ఎమ్ గుప్తా రాణి రాజేంద్ర కుమారి (ప్రజా సోషలిస్టు) చేతుల్లో ఓడిపోయినాడు పి ఎస్.పి అభ్యర్థినికి 7 వేల ఓట్లు మెజారిటీ వచ్చినది ఇది గుప్తా రెండవ ఓటమి. ఓట్ల వివరాలు ఇవి

రాణి రాజేంద్ర కుమారి 32700 ఓట్లు సి ఎమ్ గుప్తా 25528 ఓట్లు

గుప్తా ఇంతకు క్రితం లక్నోపట్టణం నుండి గత జనరల్ ఎన్నికల్లో పి ఎస్ పి ప్రధాన కార్యదర్శి త్రిలోక్ సింగ్ చేతుల్లో ఓడిపోయినాడు

త్వరలో పంచశీల కామన్వెల్తు అవతరణ

లోకసభలో శ్రీమతిలక్ష్మీమీనన్ ప్రస్తావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10

"పంచశీల కామన్వెల్తు" ఏర్పాటయ్యే దినం త్వరలోనే రాకపోదన్న ఆశాభావాన్ని కేంద్ర విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న లోకసభలో వెల్లడించారు

బ్రిటిష్ ప్రధాని పంచశీలకు ప్రధానమైన సహకారం పూర్వకమగు అంతర్జాతీయ సహకార్య విధానాన్ని యీవరకే బలపరిచి ఉన్నాడనికూడా ఆమె పేర్కొన్నారు

ఇది చాల శుభ సూచకమనీ ఒక కామన్వెల్తు సభ్య దేశం కామన్వెల్తును పంచశీల కామన్వెల్తు అని పిలవాలని సూచించడం కూడా ఒక ప్రధాన విషయమేనని శ్రీమతిమీనన్ అన్నారు ఇలాగే ఇతర కామన్వెల్తు ప్రధానులు కూడా భావిస్తే త్వరలోనే పంచశీల కామన్వెల్తు ఏర్పడగలదని ఆమె ఆశాభావం వెల్లడించారు

మున్సిపల్ ఉద్యోగులకు అదనపు కరువు భృతి

ప. బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, ఏప్రిల్ 10

రాష్ట్రంలోని మున్సిపల్ ఉద్యోగుల్లో 100 రూపాయలలోపు జీతంగల వారికి ఐదేసి రూపాయల అదనపు కరువుభృతిని చెల్లించడానికి వీలుగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు తగినంత గ్రాంటుల నివ్వడానికి నిశ్చయించింది

అదనపు కరువుభృతిని యివ్వకపోతే యీనెల మూడోవారం నుండి సమ్మెచేస్తామని దాదాపు 20 వేల మంది మున్సిపల్ ఉద్యోగులు నోటీసు నిచ్చియున్నారు

రైలుప్రయాణీకులందరకూ

మీ సామాన్లలో నగలు, మణులు, వాచీలు, సిల్కులు శాలువలు, కెమెరాలు, సంగీత వాద్య పరికరాలు లేక తదితర

"ప్రత్యేకింపబడిన వస్తువులు"

ఉన్నాయా?

ఉన్నట్లయితే, అట్టి వస్తువులను భద్రముగా రవాణా చేయుటకు గాను రైల్వేవారికి వప్పచెప్పునప్పుడు, అట్టి వస్తువులున్న ప్యాకేజి మూల్యము రు 300/- కు మించి ఉన్నప్పుడు, మీరు

1 బుకింగ్ చేయునప్పుడు వాటి మూల్యమును లిఖితపూర్వకముగా తెలియచేయుట మరియు

2. మీ చే వ్రాయబడిన మూల్యము మీద కొంతశాతము మామూలు ఫ్రెయిట్ ఛార్జీలకంటె అధికంగా చెల్లించండి.

అలా చెల్లించని పక్షంలో, అటువంటి అమూల్యమైన వస్తువులు పోయినప్పుడు, నాశనమైనప్పుడు, క్షీణించినప్పుడు, పాడైపోయినప్పుడు రైల్వేలు వాటి బాధ్యత వహించవు పై నుదహరించిన వస్తువులు ఇంకా చాల ఇతరమైనవి "ప్రత్యేకింపబడిన వస్తువులు"గా ఐ ఆర్ సి ఏ కోచింగ్ టారిఫ్ నెం 17 లో తెలుపబడినవి

మీకు సమీపంలో ఉన్న స్టేషన్ యొక్క స్టేషన్ మాస్టరుతో సంప్రదించిన యెడల పూర్తి వివరాలు మీకు తెలుపబడును

సెంట్రల్ మరియు వెస్టరన్ రైల్వేలు

భారత తంతి తపాలాశాఖ

చెండరు ప్రకటన

1958 సంవత్సరానికి పోస్టు బంట్రోతులకూ, 4 వ తరగతి సిబ్బందికి అవసరమైన అన్ని రకముల దుస్తులు తయారుచేయుటకై సీలువేయబడిన చెండర్లు హైదరాబాదు సర్కిల్ తంతి, తపాలాశాఖ డైరెక్టర్ గారికే కోరబడుచున్నవి చెండరుఫారము, కావలసిన దుస్తుల వివరములు తెలుపు షెడ్యూలు శాంపిలు, కంట్రాక్టుషరతులు వగైరా హైదరాబాదు జనరల్ పోస్టాఫీసులో దరఖాస్తుపెట్టి, రు 5 లు చెల్లించి పొందవచ్చును ఈ సొమ్ము ఏపరిస్థితులలోనూ ముదరా ఇవ్వబడదు

చెండరు 1958 ఏప్రిల్ 28 వ తేదీ ఉ॥ 11 గంటలలోగా దిగువ సంతకం చేసిన అధికారికి చేరునట్లు పంపవలెను ఆ సమయము దాటిన తర్వాత వచ్చు చెండర్లు అంగీకరించబడవు.

చెండర్లు పైన పేర్కొన్న తేదీ సాయంత్రం 3 గంటలకు, ఇష్టమైతే హాజరైన చెండరుదార్ల సమక్షంలో తెరువబడును

అన్నిటికంటే తక్కువ చెండరు విధిగా ఆమోదించాలనే నియమం లేదు ఏ చెండరునైనా, లేక అన్నింటినైనా, అంగీకరించుటకుగానీ, లేక కారణములు తెలియపరచకుండానే నిరాకరించుటకుగానీ తంతి తపాలాశాఖ డైరెక్టరుకు అధికారం ఉన్నది.

సం. బి. యస్. రావు
తంతి, తపాలాశాఖ డైరెక్టరు,
హైదరాబాదు సర్కిల్.

17 వ (సోలో) వారం

తప్పనిపరిస్థితులలో ఈ 17 వ వారము

ప్రభాత్ యందు ఆఖరివారముగా ప్రకటించడమైనది.

ఇదివరలో చూడని ప్రజలు తిరిగి చూడదలచుకున్న ప్రేక్షకులు త్వరపడవలసినదిగా కోరుచున్నాము.

ఎ. వి. ఎమ్. వారి

'భాభి'

ప్రభాత్
హైదరాబాద్.

నేడు 3 ఆటలు:
3-0, 6-15, 9-30 గం॥

మ 3 యు
లక్ష్మి - నాందేడ్. 18 వ వారం
చంద్రకాంత్ - రాయ్‌చూర్. 9 వ వారం
మోహన్ - ఔరంగాబాద్. 5 వ వారం
(Trupix) కర్నాటక విడుదల.

ఆంధ్రప్రదేశ్ లోని ఆబాలగోపాలము పొగడుచున్న మహోజ్వల పౌరాణిక చిత్రము.

శ్రావ్యమైన సంగీతము & మనోహరనృత్యములు గల గొప్ప వినోదరస గాథ.

బి. ఏ. యస్. ప్రొడక్షన్స్ వారి

వెంకటలక్ష్మి

(తెలుగు)

నటవర్గము: నాగేశ్వరరావు- అంజలిదేవి- రంగారావు- రేలంగి- ఏ. వి సుబ్బారావు- పుష్పవల్లి- సంధ్య- ఇ. వి. సరోజ- గుమ్మడి- (గెస్టుఆర్టిస్టు)

నిర్మాత & దర్శకుడు :- బి. ఏ. సుబ్బారావు. సంగీతము - ఎస్. రాజేశ్వరరావు.

దీపక్ మహల్ హైద్రాబాద్. & ప్యారడైజ్ సికింద్రాబాద్. & రాజరాజేశ్వరి వరంగల్.

నేడు 3 ఆటలు:- 3-0. 6-15 మ 3 యు 9-30 గం॥

నవయుగ రిలీజ్.

[Cima]

నేడే 3-30 గం॥ విడుదల.

గోయల్ వారి

"ఏక్‌సాల్"

తా॥ అశోక్‌కుమార్ - మధుబాల- జానీవాకర్.

నిర్మాతదర్శకులు :- దేవేంద్రగోయల్.
సంగీతం :- రవి

అజంతా - సికింద్రాబాద్.

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

Edited Printed Publishedby N. Narotham Reddy M A for the Golkonda Publications Ltd at theGolkonda PressHyderabad.